RNI TELTEL/2024/89620

తెలంగాణ

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 139 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | గురువారం - 09- జులై - 2026 | వెల రూ. 5 /-

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన
యాదగిరిగుట్ట
నూతన పాలక మండలి

క్షేత్రాభివృద్ధిపై కీలక దిశానిర్దేశం

నేటి శుభోదయ, హైదరాబాద్ : యాదగిరిగుట్ట లక్ష్మీనర సింహస్వామి దేవస్థానం నూతన పాలక మండలి సభ్యులు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమావేశంలో, ఇటీవల నూతనంగా ఏర్పాటైన ఈ బోర్డు సభ్యులు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ భేటీలో యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు చైర్మన్ ఎం. సత్యనారాయణ రెడ్డి, బోర్డు సభ్యులైన ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి, కొణిదెల సురేఖ, విజయ రాజం, పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, డాక్టర్ మల్లయ్య, స్వాతి కాంతమనేని, ఎం. రాఘవేందర్ రావు, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట క్షేత్ర అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కల్పనపై నూతన పాలక మండలికి ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేస్తూ దిశానిర్దేశం చేశారు.

ఈ ఉచిత పథకాలు ఎవరడిగారు..?

తెలంగాణ సర్కార్‌పై హైకోర్టు ఆగ్రహం

- కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతపై హైకోర్టు సందేహాలు
- శాసనసభ ఆమోదం లేకుండా ప్రజాధనం పంపిణీపై ప్రభుత్వానికి ప్రశ్నలు
- ఉద్యోగుల జీతాలు, బిల్లులు పెండింగ్‌లో ఉండగా ఉచితాలపై ఆగ్రహం
- నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశం

నేటి శుభోదయ, హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతపై హైకోర్టు తీవ్ర సందేహాలను వ్యక్తం చేసింది. శాసనసభ ఆమోదం లేకుండా కేవలం ప్రభుత్వ ఉత్తర్వుల (జీవోల) ద్వారా ఈ పథకాలను ఏ విధంగా అమలు చేస్తారని ప్రశ్నించింది. దీనిపై పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ పథకాలను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ బుధవారం విచారించారు... 2

ఎల్ఐజీ ఇళ్ల పథకానికి
లోగో పోటీ..

- విజేతలకు లక్ష రూపాయల నగదు బహుమతి
- జూలై 12లోగా డిజైన్లు సమర్పించాలని సూచన 2
- క్యూర్ పరిధిలో ఎల్ఐజీ గృహ నిర్మాణ పథకానికి లోగో

టీవీ షోలో అవకాశం పేరుతో..
మహిళపై అత్యాచారం

- టీవీ షోలో అవకాశం పేరుతో మహిళను నమ్మించిన కేటుగాళ్లు
- సికింద్రాబాద్‌లోని నిర్మానుష్య భవనంలోకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారం
- బాధితురాలి ఫిర్యాదుతో ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు 2
- కుటుంబ సమస్యలపై మాట్లాడేందుకు నగరానికి వచ్చిన బాధితురాలు

భారీగా తగ్గిన
బంగారం, వెండి ధరలు..

- భారత మార్కెట్లలో భారీగా పతనమైన బంగారం, వెండి ధరలు
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గడమే ప్రధాన కారణం
- హైదరాబాద్‌లో తులం బంగారంపై సుమారు రూ. 2,000 తగ్గుదల
- కిలో వెండి ధర రూ. 6,000 వరకు క్షీణత 2

కుండపోత వర్షం
కుప్పకూలిన నాలుగంతస్తుల భవనం

- శిథిలాల కింద కొందరు చిక్కుకొని ఉంటారని భావిస్తున్న అధికారులు
- సహాయక చర్యలు చేపట్టిన అగ్నిమాపక, పోలీసు బృందాలు
- ప్రమాద సమయంలో భవనంలో కొనసాగుతున్న నిర్మాణ పనులు 2

మమతా బెనర్జీ పార్టీకి ఈడీ షాక్
- రూ.440 కోట్ల నిధులు ఫ్రీజ్

- పార్టీకి చెందిన 3 బ్యాంకు ఖాతాల్లోని డబ్బులు ఫ్రీజ్
- కేర్‌వేల్ ఏవియేషన్ గ్రూప్‌తో లావాదేవీలపై దర్యాప్తు 2
- పార్టీ నిధులతో విమానం, హెలికాప్టర్ కొని వీజుకు తీసుకున్నట్లు ఆరోపణలు

నాకు మంత్రి పదవి ఇవ్వండి.. నీళ్లు తెచ్చి చూపిస్తా : హరీశ్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్
- మూడు నెలలు మంత్రి పదవి ఇస్తే కాళేశ్వరం నీళ్లు తెస్తానన్న హరీశ్
- విఫలమైతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని ప్రకటన
- తుమ్మిడిహట్టి ప్రాజెక్టులో కాంగ్రెస్ అవినీతికి పాల్పడిందని ఆరోపణ

నేటి శుభోదయ, హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. తనకు మూడు నెలల పాటు నీటి పారుదల శాఖ బాధ్యతలు అప్పగిస్తే, కన్నెపల్లి పంపు హౌస్ మోటార్లను ... 2

వివరణ ఎందుకు ఇస్తా..?
: కొండా సురేఖ ఫిర్యాదుపై తీవ్రంగా స్పందించిన కడియం

- తన దేవాదాయ శాఖలో శ్రీహరి సమీక్ష నిర్వహించారంటూ సురేఖ ఫిర్యాదు
- చర్యలు తీసుకోవాలంటూ రేవంత్ ను కోరిన వైనం
- తానెప్పుడూ ప్రోటోకాల్‌కు లోబడే పని చేస్తానన్న శ్రీహరి
- అధికారులతో తాను సమీక్ష నిర్వహించలేదని వెల్లడి
- ఆలయాల సమస్యల గురించి మాత్రమే అధికారులను కలిశానన్న శ్రీహరి
- రాజకీయాల్లో కొందరు కొత్త అలవాట్లు నేర్చుకుంటున్నారని విమర్శ

నేటి శుభోదయ, హైదరాబాద్ : తనకు చెందిన దేవాదాయ శాఖ అధికారులతో అధికారిక సమీక్ష నిర్వహించారంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. కడియం శ్రీహరిని వివరణ కోరాలని... విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని ఆమె కోరారు. సురేఖ చేసిన ఫిర్యాదుపై కడియం శ్రీహరి తీవ్రంగా ... 2

'మీరు ఇవ్వలేదు.. మేమే కొట్లాడి తెచ్చుకున్నాం'
- కిషన్ రెడ్డిపై భట్టి ఫైర్

- తాడిచెర్ల-2పై భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు
- కొత్త కేటాయింపు కాదన్న డిప్యూటీ సీఎం
- 2013లోనే యూపీఏ సింగరేణికి కేటాయించిందని వెల్లడి
- మైనింగ్ లీజు అనుమతులు ఆలస్యమయ్యాయని విమర్శ
- అన్ని సింగరేణి గనులు సంస్థకే ఇవ్వాలని డిమాండ్

నేటి శుభోదయ, హైదరాబాద్ : తెలంగాణలో తాడిచెర్ల–2 కోల్ బ్లాక్ అంశం రాజకీయంగా వేడెక్కింది. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వేలం లేకుండానే ఈ బొగ్గు గనిని సింగరేణికి కేటాయించిందన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గట్టి కౌంటర్ ఇచ్చారు. ఇది కొత్త కేటాయింపు కాదని, రాష్ట్ర ప్రభుత్వం పోరాడి అనుమతులు తెచ్చుకుందని పేర్కొన్నారు. మీడియాతో మాట్లాడిన భట్టి విక్రమార్క.. తాడిచెర్ల–2 బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం సంతోషకరమేనని చెప్పారు. అయితే ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వాస్తవాలను దాస్తున్నారని ఆరోపించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు... 2

ఎల్ఐజీ ఇళ్ల పథకానికి
లోగో పోటీ..

మొదటిపేజీ తరువాయి..
తెలంగాణ ప్రభుత్వం 'క్యూర్' పరిధిలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎల్ఐజీ గృహ నిర్మాణ పథకానికి అధికారిక లోగో రూపకల్పన కోసం తెలంగాణ హౌసింగ్ బోర్డు ప్రజల నుండి ఎంట్రీలను ఆహ్వానిస్తోంది. ఉత్తమ లోగోను డిజైన్ చేసిన విజేతకు రూ. 1 లక్ష నగదు బహుమతిని అందజేయనున్నట్లు ప్రకటించింది. ఆసక్తి గల వారు తమ డిజైన్లను 2026, జూలై 12వ తేదీ లోపు సమర్పించాల్సి ఉంటుంది. హౌసింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ వి.పి. గౌతమ్ ఈ వివరాలను వెల్లడించారు. లోగో పోటీలో పాల్గొనాలనుకునే డిజైనర్లు, విద్యార్థులు, కళాకారులు, ఇతర సృజనకారులు తమ ఎంట్రీలను హౌసింగ్ బోర్డ్ అధికారిక ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్ ద్వారా పంపవచ్చని తెలిపారు. ఇప్పటికే ఈ పథకానికి పేరు సూచించేందుకు జూన్ నెలలో నిర్వహించిన పోటీకి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. దాదాపు 14,000 ఎంట్రీలు రాగా, ప్రస్తుతం వాటిని పరిశీలిస్తున్నారు. విజేతను త్వరలోనే ప్రకటించి, పథకం ప్రారంభోత్సవ వేదికలో బహుమతిని అందజేస్తామని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వి.పి. గౌతమ్ పేర్కొన్నారు.

టీవీ షోలో అవకాశం పేరుతో..
మహిళపై అత్యాచారం

మొదటిపేజీ తరువాయి.. హైదరాబాద్‌లో అమానుష ఘటన చోటుచేసుకుంది. టెలివిజన్ షోలో పాల్గొనే అవకాశం కల్పిస్తామని నమ్మబలికిన ఇద్దరు వ్యక్తులు ఓ మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. సికింద్రాబాద్‌లోని రాణిగంజ్‌లో మంగళవారం జరిగిన ఈ ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన 43 ఏళ్ల బాధితురాలు, వరకట్న వేధింపులు మరియు కుటుంబ కలహాల కారణంగా గత రెండేళ్లుగా భర్తకు దూరంగా ఉంటూ, తన ఏడేళ్ల కుమారుడితో కలిసి జీవిస్తున్నారు. తన కుటుంబ సమస్యలను పరిష్కరించేందుకు ఒక టెలివిజన్ కార్యక్రమంలో పాల్గొనాలని ఉద్దేశంతో ఆమె హైదరాబాద్‌కు వచ్చారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఉండగా ఓ వ్యక్తి ఆమెను పరిచయం చేసుకుని, టీవీ షో నిర్వాహకులతో తనకు పరిచయాలు ఉన్నాయని నమ్మబలికాడు. అనంతరం ఆమెను రాణిగంజ్‌లోని హైదర్ కాంప్లెక్స్‌లో ఉన్న ఒక నిర్మానుష్య భవనంలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత మరో వ్యక్తి కూడా అక్కడికి చేరుకుని ఆమెపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. అనంతరం ఆమె నేరుగా మహంకాళి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, నిందితులుగా అనుమానిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

మమతా బెనర్జీ పార్టీకి ఈడీ షాక్
- రూ.440 కోట్ల నిధులు ఫ్రీజ్

మొదటిపేజీ తరువాయి..
పశ్చిమ బెంగాల్ అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద ఆ పార్టీకి చెందిన మూడు బ్యాంకు ఖాతాలను ఈడీ అధికారులు స్తంభింపజేశారు. ఈ ఖాతాల్లో సుమారు రూ.440.42 కోట్ల నిధులు ఉన్నట్లు బుధవారం అధికారులు వెల్లడించారు. ఏవియేషన్ రంగానికి చెందిన 'కేర్‌వెల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్'కు సంబంధించి జరుగుతున్న అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలపై ఈడీ సుదీర్ఘ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా ఢిల్లీ-ఎన్‌సీఆర్, కోల్‌కతా పరిసర ప్రాంతాల్లోని ఐదు చోట్లో సోదాలు నిర్వహించిన అనంతరం ఈడీ ఈ నిర్ణయం తీసుకుంది.

కుండపోత వర్షం
- ఢిల్లీలో కుప్పకూలిన నాలుగంతస్తుల భవనం

మొదటిపేజీ తరువాయి..
దేశ రాజధాని ఢిల్లీని కుండపోత వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం ధాటికి వాయువ్య ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో ఒక నాలుగంతస్తుల భవనం కుప్పకూలింది. ఈ ప్రమాద సమయంలో శిథిలాల కింద పలువురు చిక్కుకొని ఉండవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రోహిణి సెక్టార్-16లోని ఒక ఎంసీడీ పాఠశాల సమీపంలో బుధవారం సాయంత్రం ఈ ఉదంతం చోటుచేసుకుంది. సమాచారం అందిన వెంటనే ఢిల్లీ అగ్నిమాపక శాఖకు చెందిన నాలుగు సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. కూలిపోయిన భవనం అత్యంత పురాతనమైనదని, ప్రమాద జరిగిన సమయంలో అక్కడ కొన్ని నిర్మాణ పనులు కూడా జరుగుతున్నట్లు ప్రాథమికంగా తెలిసింది. భారీ వర్షం కారణంగానే ఈ భవనం కూలిపోయి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులు, పౌర సరఫరాల అధికారులు కూడా సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. శిథిలాలను తొలగిస్తూ, లోపల ఎవరైనా చిక్కుకున్నారేమోనని గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, ఈ ప్రమాదంలో చిక్కుకున్న వారి సంఖ్య గానీ, మృతులు లేదా గాయపడిన వారి వివరాలు గానీ ఇప్పటి వరకు అధికారికంగా వెల్లడి కాలేదు.

ఈ ఉచిత పథకాలు ఎవరడిగారు?
- తెలంగాణ సర్కార్‌పై హైకోర్టు ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి.. చట్టసభ ఆమోదం లేకుండా ప్రజాధనాన్ని పంపిణీ చేయడం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 245, 246లకు విరుద్ధమని పిటిషనర్ వాదించారు. ఈ పథకాలకు సంబంధించి జారీ చేసిన 8 జీవోలను రద్దు చేయాలని కోరారు. విచారణ సందర్భంగా న్యాయమూర్తి ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. "ఉద్యోగులకు జీతాలు ఆలస్యమవుతున్నాయి, కాంట్రాక్టర్ల బిల్లులు, భూసేకరణ పరిహారం వంటివి పెండింగ్‌లో ఉన్నాయి, నిధుల కోసం ప్రభుత్వ భూములను విక్రయిస్తున్నారు. మరోవైపు రాష్ట్రం అప్పుల్లో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఉచిత పథకాలను ఎవరు అడిగారు?" అని కోర్టు ఘాటుగా ప్రశ్నించింది. ప్రభుత్వం వద్ద అదనపు నిధులు ఉంటే ఉచితాలు ఇవ్వవచ్చని, కానీ చెల్లింపుల విషయంలో ప్రభుత్వానికి సరైన ప్రాధాన్యత ఉండాలని హితవు పలికింది. 2014లో ప్రారంభమైన ఈ పథకాల కింద ఇప్పటివరకు రూ.13,484 కోట్లు ఖర్చు చేశారని, కాగ్ నివేదికల ప్రకారం సుమారు రూ.90 కోట్లు అనర్హులకు అందాయని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ తరపున వాదనలు వినిపించిన అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్, నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేందుకే ఈ పథకాలు అమలు చేస్తున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి స్థిరంగా ఉందని తెలిపారు. ఇరుపక్షాల వాదనల అనంతరం, నాలుగు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఆగస్టు 5కి వాయిదా వేసింది. అయితే, ఈ పథకాలపై తక్షణ స్టే ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది.

నాకు మంత్రి పదవి ఇవ్వండి.. నీళ్లు తెచ్చి చూపిస్తా : హరీశ్

మొదటిపేజీ తరువాయి.. ఆన్ చేసి ఎల్లం పల్లికి నీటిని తరలిస్తానని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ ఈ ప్రక్రియలో విఫలమైతే తాను రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సంచలన ప్రకటన చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్ రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలను వివరించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టులో కాంగ్రెస్ నేతలు రూ.2,328 కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. బ్యారేజీని 152 మీటర్ల ఎత్తులో నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అనుమతిని చ్చిందని, ఆ ఒప్పంద పత్రాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తాను చెబుతున్న విషయాలు అబద్ధమని తేలితే తన పదవికి రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. నదుల్లో నీటి లభ్యత ఉన్నప్పటికీ జలాశయాలను నింపడం లేదని, దేవాదుల పంపులను నడపడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. వరంగల్ జిల్లాలో 90 శాతం చెరువులు ఎండిపోవడం ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు. నిపుణుల సలహాలు, కేంద్ర ప్రభుత్వ అనుమతులతోనే తాము కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించామని, ఇందులో ఎలాంటి రాజకీయ కోణం లేదని హరీశ్ రావు సమర్థించుకున్నారు. తమ ప్రభుత్వంపై కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తోందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని, దీనికి కేసీఆర్, హరీశ్ రావులే బాధ్యులని జ్యుడీషియల్ కమిషన్ నివేదిక ఇవ్వడం, అలాగే సీబీఐ విచారణకు డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో హరీశ్ రావు ఈ విధంగా ఎదురుదాడికి దిగారు.

వివరణ ఎందుకు ఇస్తా..?
- కొండా సురేఖ ఫిర్యాదుపై తీవ్రంగా స్పందించిన కడియం

మొదటిపేజీ తరువాయి..
స్పందించారు. "నేను ఏ తప్పూ చేయలేదు. అలాంటప్పుడు ఎవరికీ వివరణ ఇవ్వాల్సిన అవసరం నాకు లేదు" అని ఆయన తేల్చి చెప్పారు. తాను ఎప్పుడూ ప్రోటోకాల్‌కు లోబడే పనిచేస్తానని స్పష్టం చేసిన కడియం... ఇదంతా కేవలం అవగాహన లోపం వల్లనే జరుగుతోందని అన్నారు. దేవాదాయ శాఖపై సమీక్ష నిర్వహించే హక్కు తనకు లేదనే విషయం ఒక ప్రజాప్రతినిధిగా తనకు తెలుసని కడియం శ్రీహరి అన్నారు. "నా నియోజకవర్గంలోని పలు ఆలయాల సమస్యల పరిష్కారం కోసం మాత్రమే సంబంధిత శాఖ కమిషనర్, అధికారులు, ఆలయ చైర్మన్లను కలిశాను. అక్కడ ఎలాంటి అధికారిక సమీక్ష నిర్వహించలేదు. కేవలం క్షేత్రస్థాయి సమస్యలను మాత్రమే వారి దృష్టికి తీసుకెళ్లాను" అని వివరించారు. దేవాదాయ శాఖలో నిధులు లేవని చెప్పడంతో... ఆలయాల అభివృద్ధికి సంబంధించిన ఎస్టిమేషన్‌లను (అంచనాలను) మాత్రమే కోరినట్లు వెల్లడించారు. ఈ వివాదంపై కొండా సురేఖను ఉద్దేశించి కడియం శ్రీహరి పరోక్షంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. "రాజకీయాల్లో కొందరు కొత్త అలవాట్లు నేర్చుకున్నారు. నిత్యం ఏదో ఒక కాంట్రవర్సీ క్రియేట్ చేస్తూ... వార్తల్లో ఉంటూ ప్రజల మధ్య బతకాలని చూస్తున్నారు" అని ఎద్దేవా చేశారు. తన నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం తాను ఎవరినైనా కలుస్తానని... అవసరమైతే మంత్రులను, ముఖ్యమంత్రిని కూడా కలిసి నిధులు సాధించుకుంటానని స్పష్టం చేశారు.

భారీగా తగ్గిన
బంగారం, వెండి ధరలు

మొదటిపేజీ తరువాయి.. భారత మార్కెట్లలో బుధవారం బంగారం, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి. పశ్చిమాసియాలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు సడలడం, తదనుగుణంగా అంతర్జాతీయ మార్కెట్లలో చోటుచేసుకున్న మార్పులే ఇందుకు ప్రధాన కారణమయ్యాయి. హైదరాబాద్‌లో బుధవారం మధ్యాహ్న సమయానికి 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర సుమారు రూ. 2,000 తగ్గి రూ. 1,46,730 వద్ద నిలిచింది. వెండి ధరలో మరింత పతనం నమోదైంది. కిలో వెండి ధర దాదాపు రూ. 6,000 క్షీణించి రూ. 2.28 లక్షలకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్లలో ఔన్సు బంగారం ధర 4,200 డాలర్ల సమీపం నుంచి తగ్గి 4,049 డాలర్ల వద్ద కదలాడుతోంది. ఔన్సు వెండి 58.40 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. భారత ఫ్యూచర్స్ మార్కెట్లలోనూ ఇదే ధోరణి కొనసాగింది. ఎంసీఎక్స్ మార్కెట్‌లో ఆగస్టు గోల్డ్ ఫ్యూచర్స్ 1.5 శాతం మేర నష్టపోగా, సెప్టెంబర్ సిల్వర్ ఫ్యూచర్స్ 3 శాతానికి పైగా క్షీణించాయి. ఇరాన్‌తో కాల్పుల విరమణ లేదా తాత్కాలిక శాంతి ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన అనంతరం ధరల్లో ఈ దిద్దుబాటు చోటుచేసుకుంది. ఈ పరిణామంతో పశ్చిమాసియాలో అనిశ్చితి తగ్గింది. దీంతో ఇన్వెస్టర్లు బంగారం, వెండి వంటి సురక్షిత పెట్టుబడుల నుంచి తమ దృష్టిని మళ్లించడంతో ధరలు తగ్గుముఖం పట్టాయి.

'మీరు ఇవ్వలేదు.. మేమే కొట్టాడి తెచ్చుకున్నాం' - కిషన్ రెడ్డిపై భట్టి ఫైర్

మొదటిపేజీ తరువాయి.. తాడిచెర్ల-2 బొగ్గు గనిని 2013లో అప్పటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటాయించిందని భట్టి తెలిపారు. అలాంటప్పుడు ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కొత్తగా కేటాయించింది ఏంటని ప్రశ్నించారు. బ్లాక్ కేటాయించినప్పటికీ మైనింగ్ లీజుకు అవసరమైన అనుమతులు మాత్రం ఇవ్వలేదని చెప్పారు. కొత్త చట్టం ప్రకారం తాడిచెర్ల-2ను సింగరేణికి ఇవ్వబోమని కేంద్రం చెప్పిందన్నారు. అయితే ఆ చట్టం అమల్లోకి రాకముందే ఈ బ్లాక్ సింగరేణికి కేటాయించిన విషయాన్ని తాము ప్రధాని, కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పోరాడటంతో చివరకు అనుమతులు వచ్చాయని చెప్పారు. ఇప్పటికైనా అనుమతులు ఇచ్చినందుకు కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణపై నిజంగా బీజేపీకి ప్రేమ ఉంటే సింగరేణి పరిధిలో ఉన్న అన్ని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని భట్టి డిమాండ్ చేశారు. అదే తెలంగాణ ప్రయోజనాలను కాపాడే నిర్ణయమవుతుందని అన్నారు.

కువైట్‌లో తెలంగాణ యువకుడి మిస్సింగ్ మిస్టరీ వీడింది
- ఎడారిలో పూడ్చిపెట్టిన యజమానులు

నేటి శుభోదయ, డెస్క్ : ఉపాధి నిమిత్తం కువైట్‌కు వెళ్లిన తెలంగాణ యువకుడి అదృశ్యం ఉదంతం విషాదాంతమైంది. కొన్ని నెలల క్రితం అదృశ్యమైన సదరు యువకుడి మృతదేహాన్ని కువైట్ పోలీసులు ఎడారి ప్రాంతంలో గుర్తించారు. పని ప్రదేశంలో జరిగిన ప్రమాదాన్ని కప్పిపుచ్చేందుకు యజమానులు మృతదేహాన్ని రహస్యంగా పాతిపెట్టినట్లు విచారణలో వెల్లడైంది. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం కోరట్‌పల్లి తండాకు చెందిన గుగులోత్ కైలాష్ (30) మెకానికల్ ఇంజనీర్‌గా కువైట్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ ఏడాది మార్చి 19న అల్-సల్మీ ఎడారి ప్రాంతంలో ఓ భారీ యంత్రానికి (జేసీబీ/క్రేన్) మరమ్మతులు చేసేందుకు యజమానితో కలిసి వెళ్లాడు. ఆ సమయంలో ప్రమాదవశాత్తు సదరు యంత్రం కుప్పకూలడంతో కైలాష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ హఠాత్పరిణామంతో భయాందోళనకు గురైన యజమాని, అతని కుమారుడు చట్టపరమైన చర్యల నుంచి తప్పించుకునేందుకు పోలీసులకు సమాచారం ఇవ్వలేదు. ఈ క్రమంలో కైలాష్ మృతదేహాన్ని ఎడారిలోని నిర్మానుష్య ప్రాంతానికి తరలించి రహస్యంగా పూడ్చిపెట్టారు. అయితే, కొద్ది రోజుల తర్వాత తీవ్రమైన ఎండల ప్రభావంతో మృతదేహం పాక్షికంగా బయటపడింది. కైలాష్ అదృశ్యంపై కేసు నమోదు చేసిన కువైట్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులు లోతుగా దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా, కైలాష్ నిందితులతో కలిసి ఎడారిలోకి వెళ్లినట్లు, కానీ తిరిగి రానట్లు స్పష్టమైంది. దీంతో యజమాని కుమారుడిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. నిందితుడి సమాచారంతో మృతదేహాన్ని వెలికితీసిన ఫోరెన్సిక్ బృందాలు అవశేషాలను స్వాధీనం చేసుకున్నాయి. ఈ కేసులో ఒకరిని అరెస్ట్ చేయగా, ప్రధాన నిందితుడు దేశం విడిచి పారిపోయినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. కైలాష్ మృతితో అతని స్వగ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

జూలూరుపాడు మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని

పరిశీలించిన బానోత్ మనీషా మదన్ లాల్

ఖమ్మం, నేటి శుభోదయ :

వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) కార్యక్రమాన్ని బుధవారం వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మనీషా మదన్ లాల్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియ, ఓటరు జాబితా సవరణ పనులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె సంబంధిత అధికారులతో మాట్లాడి కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటరు జాబితా నుంచి తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు.అనంతరం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి వారి ఓటరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాలో పేర్లు ఉన్నాయా లేదా, ఏవైనా అభ్యంతరాలు లేదా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను ప్రశ్నించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడం ఎన్నికల సంఘం, అధికారుల బాధ్యత అని బానోత్ మనీషా మదన్ లాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

3 వ ప్రపంచ తెలుగు రచయిత్రుల మహాసభలో

ఖమ్మంకు ప్రతీష్టాత్మక స్థానం

ఖమ్మం , నేటి శుభోదయ :



ఈనెల 11,12 తేదీలలో విజయవాడ కె బి ఎన్ కళాశాల లో మూడవ ప్రపంచ తెలుగు రచయిత్రుల మహాసభలు రెండు రోజుల పాటు కృష్ణా జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సభలలో ఖమ్మం వికాస వేదిక సాహిత్య సంస్థ కు అత్యంత ప్రాధాన్యత కల్పించడం విశేషం ఈ సభలకు కార్యనిర్వాహక కమిటీ లో వికాస వేదిక సాహిత్య సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ ను కార్యదర్శి గా, కవిసమ్మేళనం సభావేదిక కు కన్వీనర్ గా ఎన్నిక చేయగా సంస్థ జిల్లా కార్యదర్శి తిరునగరి శ్రీనివాస రావు, ఎన్. మధు శ్రీ, యడవల్లి శైలజ, చింతమళ్ళ సునీత, సంస్థ యువ తత విభాగం అధ్యక్షులు గుడిసె రాజశేఖర్ లు నిర్వహణ భాద్యతలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సభలు వర్ధమాన కవులకు, బాలకవులకు విజ్ఞానవంతంగా ఉంటూ, గొప్ప వారిని కలుసుకొని అనుభవాలను పంచుకునే అవకాశం అనుభూతి కలుగుతుంది.

మానవత్వానికి చిరునామా, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ దాతృత్వం

హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ :

సమాజంలో రాజకీయ నాయకులు ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుంటారు. అయితే అధికారంలో ఉన్నప్పుడే కాకుండా, ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగించే నాయకులు అరుదుగా కనిపిస్తారు. అలాంటి వారిలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఒకరు. ప్రజాసేవను రాజకీయాలకు మాత్రమే పరిమితం చేయకుండా, మానవీయ విలువలకు ప్రాధాన్యం ఇస్తూ తన సొంత మమత ఆసుపత్రి ద్వారా వివిధ ప్రాంతాలకు చెందిన 40 మంది పేద, అవసరమైన రోగులకు పూర్తిగా ఉచితంగా మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించడం గొప్ప సేవా కార్యక్రమంగా నిలిచింది.మోకాళ్ల నొప్పులతో ఎన్నో సంవత్సరాలుగా బాధపడుతున్న వృద్ధులు, పేద కుటుంబాలకు చెందిన వారు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్స చేయించుకోలేక నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్న అనేక మందికి ఈ కార్యక్రమం కొత్త జీవితాన్ని ప్రసాదించింది. సాధారణంగా మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలకు లక్షల రూపాయల ఖర్చు అవుతుంది. ఆ భారాన్ని భరించలేని అనేక మంది రోగులు బాధతోనే జీవితం గడపాల్సిన పరిస్థితి ఉంటుంది. అలాంటి సమయంలో 40 మంది రోగులకు ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించడం అనేది పువ్వాడ కు ఉన్న నిజమైన మానవతా సేవకు అద్దం పడుతోంది.ప్రజల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది అనే భావనతో చేపట్టిన ఈ కార్యక్రమం, ఆరోగ్య సేవలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పానికి నిదర్శనం. చికిత్సతో పాటు అవసరమైన వైద్య పర్యవేక్షణ, నాణ్యమైన వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యుల సేవలు అందించడం ద్వారా రోగులకు సంపూర్ణ ఆరోగ్య భద్రత కల్పించడం పట్ల పువ్వాడను ప్రశంసించాలి.ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో విశ్వాసాన్ని పెంచడమే కాకుండా, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఆశాకిరణంగా నిలుస్తాయి. ప్రజల కళ్లలో ఆనందాన్ని నింపడం, వారి జీవితాల్లో తిరిగి నడిచే శక్తిని తీసుకురావడం కంటే గొప్ప సేవ మరొకటి ఉండదు. ఈ ఉచిత మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సల ద్వారా లబ్ధి పొందిన ప్రతి కుటుంబం జీవితాంతం గుర్తుంచుకునే సేవ ఇది.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేపట్టిన ఈ కార్యక్రమం రాజకీయాలకు అతీతంగా మానవత్వం, సేవాభావం, సామాజిక బాధ్యతలకు ప్రతీకగా నిలిచింది. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆయన చూపుతున్న చొరవ, సమాజం పట్ల ఉన్న అంకితభావాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది.ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే సేవలు ఎప్పటికీ చిరస్థాయిగా నిలుస్తాయి. ఉచితంగా 40 మంది రోగులకు విజయవంతంగా మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించడం ద్వారా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటిచెప్పారు. ఇది కేవలం వైద్య సేవ మాత్రమే కాదు, బాధలో ఉన్న వారికి కొత్త ఆశను, కొత్త జీవితాన్ని, కొత్త అడుగులను అందించిన మహోన్నత మానవతా యజ్ఞం. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సేవా స్ఫూర్తిని మరింత పెంపొందించి, ప్రజల సంక్షేమమే పరమావధి అనే సందేశాన్ని బలంగా చాటుతున్నాయి.

ఘనంగా తల్లంపాడు గ్రామంలో లో

వైఎస్సార్ జయంతి వేడుకలు

ఖమ్మం, నేటి శుభోదయ :

ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి"డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లంపాడు గ్రామ సర్పంచ్ముమ్మరి అంబేద్కర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉప అధ్యక్షులు పిల్లికండ్ల శేఖర్, పాలేరు నియోజకవర్గ మాకమిటీ డైరెక్టర్ సరసాని వెంకటరెడ్డి, గ్రామవార్డు నెంబర్లు రేపాల ఉపేందర్, దారోజ్ కార్తీక్, గ్రామ పెద్దలు నూతలపాటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమనబోయిన సత్యనారాయణ,మాజీ సర్పంచ్ రాంమూర్తి, సీనియర్ నాయకులు పిల్లి వెంకన్న, నూకల సూర్యనారాయణ (కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ)సంపసాని తిరపయ్య, సోమనబోయిన లింగయ్య(యాదవ సంఘం) నాయకులు, ఆవునూరి ఉపేందర్, ఏవిఆర్, రెంటల రమేష్, యాకుబ్, సంకబుడ్డి లింగయ్య,నాగటి కిషోర్,దండుగుల అక్కరావు (రామ్), సంకబుడ్డి లింగా,సిలివేరి గణేష్, వెంకటేష్, మర్రి నాగార్జున్,కుంచాల రవి,కారేకుల వీరభద్రం,దేశబోయిన సంతోష్,పిల్లి అనిల్,నాగటి బద్రి,రెంటల శ్యామ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. తొలుత ఆయన విగ్రహాన్ని కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : తుంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం, నేటి శుభోదయ :

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజా హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ 77వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబి స్వర్ణకుమారి, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణతో కలిసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అంతకుముందు ఖమ్మం నగరంలోని 16వ డివిజన్, 7వ డివిజన్లతో పాటు ఖమ్మం రూరల్ మండలంలోని కొండాపురంలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు దయాకర్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఇంబర్స్‌మెంట్ వంటి పథకాలతో వైఎస్సార్ పేదల గుండెల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని, కార్యకర్తలంతా ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, బోడా మంగీలాల్, ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిన అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తోట వీరభద్రం, నాయకులు కల్లెం వెంకట్ రెడ్డి, బండి జగదీష్, డివిఆర్ బాబు, మద్ది మల్లారెడ్డి, పుల్లయ్య, లింగాల రవికుమార్, మందడపు రామకృష్ణ రెడ్డి, మందడపు మనోహర్, ఉమ్మినేని కృష్ణ, భీమనాథుల అశోక్ రెడ్డి, కొప్పెర ఉపేందర్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, షేక్ ఇమామ్, చింతమల్ల గురుమూర్తి, బోడా శ్రావణ్ కుమార్, తాళ్లూరి రాము, చంద్రు నాయక్, బాణోతు దివ్య, బట్టపోతుల సతీష్, చల్లా కృష్ణారెడ్డి, హారిక నాయుడు, మొగిలిచర్ల సైదులు, ఎయిర్‌టెల్ నర్సింహారావు, వెనిగళ్ళ నాగేశ్వరరావు, ఆటోప్రసాద్, నాగరాజు, విప్లవ్ కుమార్, మద్ది వీరారెడ్డి, వెంపటి రవి, పంతులు నాయక్, చింతమల్ల రవి, బండి సతీష్, కన్నెటి అనిల్, తంబి, కరాటే వేణు, ఉపేందర్, రాజు, తిరుపతమ్మ, రుడావత్ రమాదేవి, కన్నెగంటి రావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్సార్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.

ఘనంగా రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి

చింతూరు , నేటి శుభోదయ : చింతూరు మండలంలో దిగవంత మాజీ మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని ఘనంగా జరిపారు .ఈ కార్యక్రమంలో వ్యక్తలు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి చేసినటువంటి మంచి పనులను గుర్తు చేసుకుంటూ ఆయనను వేనోళ్ల కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలంటే ఈ రాష్ట్రంలో మళ్లీ జగన్మోహన్ రెడ్డి పరిపాలన తిరిగి రావాలని దానికోసం కార్యకర్తలందరూ కష్టపడి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి, జడ్పిటిసి చిచ్చుడి మురళి , ఎంపీపీ సవలం అమల , చింతూరు కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ జిక్రియా , చింతూరు మాజీ సర్పంచ్ కారం కన్నా రావు , యగుమంటి శ్రీలత, పండా నాగరాజు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకా సీతారామయ్య , మడకం శిరమయ్య , కారం సాయి బాబా , పాండ్రు మహేష్, మినప వెంకట్రావు, ఇల్లా మురళి,రాంప్రసాద్, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, సయ్యద్ జిలాని, మహమ్మద్ కరీముల్లా, మహమ్మద్ ఎజాజ్, కారంపూడి రాజేష్, నరేష్(నంద్యాల) తదితరులు పాల్గొన్నారు.

గంగుల శ్రీనుకు బిఆర్ఎస్ నేతల ఘన నివాళి

బోనకల్, నేటి శుభోదయ : బోనకల్ గ్రామానికి చెందిన గంగుల శ్రీను మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఆయన మరణవార్త తెలుసుకున్న బోనకల్ ఉప సర్పంచ్ బానోత్ కొండ నివాసానికి చేరుకుని, గంగుల శ్రీను పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండపనేని సుధాకర్ రావు, గ్రామ శాఖ కార్యదర్శి తేలూరి రమేష్, రెండో వార్డు సభ్యుడు మరిది శేషు, మూడో వార్డు సభ్యుడు శ్రీను, అంతోటి రవి ప్రసాద్, మంద నాగరాజు, గంగుల పుల్లయ్య, గంగుల నాగయ్య, చేబ్రోలు నాగరాజు, వరుగు నరసింహారావుతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గంగుల శ్రీనుకు ఘనంగా నివాళులర్పించారు.గంగుల శ్రీను ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని నాయకులు ఆకాంక్షించారు.

శేరిలింగంపల్లిలో ఘనంగా డాక్టర్ వై.ఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు..

శేరిలింగంపల్లి, నేటి శుభోదయ : డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా మియాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద యూత్ కాంగ్రెస్ నాయకుడు రంగా రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మన్నే నరేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల కార్యక్రమంతో పాటు అయ్యప్ప సొసైటీలో సురేష్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపు, అన్నదాన కార్యక్రమంలో వి. జగదీశ్వర్ గౌడ్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ , తెలంగాణ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ మారబోయిన రఘునాథ్ యాదవ్ , ట్రై కార్ చైర్మెన్ బెల్లయ్య నాయక్, కాంగ్రెస్ నాయకుడు యలమంచి ఉదయ్ కిరణ్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, కళాశాల విద్యార్థులు మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొని డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి, విగ్రహానికి పూల మాలలు సమర్పించి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయం, రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి వంటి రంగాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఏ విద్యార్థి భవిష్యత్తుకు అడ్డంకి కాకూడదనే సంకల్పంతో ఉన్నత విద్యకు అవకాశాలు కల్పించే అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని తెలిపారు. విద్య ద్వారా వ్యక్తి జీవితమే కాకుండా కుటుంబం, సమాజం, రాష్ట్ర భవిష్యత్తు కూడా మారుతుందనే విశ్వాసంతో ఆయన పాలన సాగిందని అన్నారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు గ్రామాల్లో పర్యటిస్తూ వారి కష్టసుఖాల్లో భాగస్వామి కావడం వైఎస్ఆర్ నాయకత్వంలోని విశిష్ట లక్షణమని అన్నారు. సంక్షేమ పథకాల ద్వారా లక్షలాది కుటుంబాల్లో ఆశలు నింపి, ప్రభుత్వం ప్రజల గడపకు చేరాలనే ఆలోచనను కార్యరూపంలో చూపించిన దూరదృష్టి గల నాయకుడిగా ఆయన చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.ఈ కార్యక్రమాల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, కృష్ణ, మన్నేపల్లి సాంబశివరావు, కట్ల శేఖర్ రెడ్డి, మహిపాల్ యాదవ్, మోహన్ సింగ్, గోపాల్ నాయక్, మిరియాల ప్రీతం, శ్రీమతి ప్రసన్న సురేష్ నాయక్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీహరి, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్య రాజన్, రాంచందర్ గౌడ్, రవికుమార్, శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాకీర్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పటేల్, సాయి కిషోర్, రామస్వామి, సురేష్, బ్రహ్మయ్య యాదవ్, ముక్తార్, యాద గౌడ్, హరి కిషన్, సాజిద్, డాక్టర్ ప్రసాద్, శ్యామ్ నాయక్, ప్రేమ్ యాదవ్, సర్దార్, మహిళా కాంగ్రెస్ నాయకులు అనిత, జయ, మణేమ్మ తదితరులు పాల్గొన్నారు.

11 న ఖమ్మం లో అరుణోదయ నాగన్న సంస్మరణ సభ

ఖమ్మం, నేటి శుభోదయ : ఈనెల 11వ తేదీన సాయంత్రం 4 గంటల నుండి భక్త రామదాసు కళాక్షేత్రంలో భారత విప్లవోద్యమ సాంస్కృతికోద్యమ నేత అరుణోదయ నాగన్న కు నివాళి అర్పిస్తూ సంస్మరణ సభను నిర్వహిస్తున్నాం అని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అరుణోదయ నాగన్న సంస్మరణ సభ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. నాగన్న మిత్రులు ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 ఏళ్లుగా ఆట,పాటలతో ఊరురా తిరిగి దోపిడీ, అనిచివేత, అసమానతలు లేని సమాజం కోసం తన పాట ద్వారా ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసిన గొప్ప యోధుడు నిస్వార్థంగా నిజాయితీగా తను నమ్ముకున్న రాజకీయాల కోసం ప్రజల కోసం చివరి వరకు నిలబడ్డ గొప్ప మహనీయుడు అని అన్నారు. ఈ సభను నాగన్న మిత్రులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని పార్టీలకు అతీతంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి అరుణోదయ, ప్రజా కళామండలి, ప్రజానాట్య మండలి, సాంస్కృతిక కళాకారులు, జానపద కళాకారులు, కవులు,రచయితలు హాజరవుతున్నారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, వివిధ రాజకీయ పార్టీలు ప్రతి ఒక్కరు పాల్గొని నాగన్నకు ఘన నివాళి అర్పించి సభను విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో స్పర్శ భాస్కర్,బిచ్చల తిరుమల్ రావు,తాళ్లూరు వేణు,చిర్ర రవి,దేవిరెడ్డి విజయ్, విప్లవ కుమార్,కట్ట శేఖర్ పిఆర్టియు జిల్లా అధ్యక్షులు,బాబురావు, ఎస్.పూర్ణచందర్రావు,జి. నరేందర్,వజ్జ శ్రీనివాసరావు,యు. వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, మాధవరావు,చావగాని బాబు,కొండమీది మురళి, సి.హెచ్.రాంబాబు, అరుణోదయ నాగన్న మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలు మాఫీ చేసి తిరిగి పంట రుణాలు అందించాలి

ఖమ్మం, నేటి శుభోదయ : వైరా నియోజకవర్గంలోని ఏన్కూర్ మండల పరిధిలోని మూలపోచారం, రాంనగర్ తండా, రంగాపురం, నెమలిపురి, కేసుపల్లి గ్రామాల పోడు గిరిజన రైతులకు గత ప్రభుత్వ హయాంలో అటవీ హక్కుల చట్టం కింద హక్కు పత్రాల ఆధారంగా పొందిన పంట రుణాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ వర్తించకపోవడంతో, తెలంగాణ గిరిజన సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు రుణమాఫీ చేయాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర్, లీడ్ బ్యాంక్ మేనేజర్, జిల్లా వ్యవసాయ అధికారులకు వినతిపత్రం అందజేశారు.తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం, సీపీఎం ఏన్కూర్ మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు పోడు గిరిజన రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రుణమాఫీ ఎందుకు అమలు కాలేదనే విషయంపై మండల వ్యవసాయ అధికారి, తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్ తిమ్మారావుపేట శాఖ మేనేజర్‌తో అధికారులు చర్చించి పూర్తి వివరాలు తెలుసుకుంటామని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్‌తో జరిగిన సమావేశంలో పోడు రైతుల సమస్యలు, రుణమాఫీ అంశాన్ని వివరించారు. రైతుల గోడును విన్న కలెక్టర్, ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి రుణమాఫీ జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో పోడు రైతులకు ఇచ్చిన పంట రుణాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు. దీంతో వడ్డీలు పెరిగి రైతులపై భారీ భారం పడిందని, బ్యాంకు అధికారులు నోటీసులు జారీ చేసి వేధించడం అన్యాయమని విమర్శించారు.మూలపోచారం ప్రాంతంలోని పోడు గిరిజన రైతులందరికీ వెంటనే రుణమాఫీ అమలు చేసి, తిరిగి ప్రతి రైతుకు రూ.1 లక్ష వరకు పంట రుణం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు ఏర్పుల రాములు, ఇటికల లెనిన్, పోడు రైతులు రామీ, సుగుణ, భారతమ్మ, రంగి, ఎల్లమ్మ, సక్కుబాయి, మంగమ్మ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలి : మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం, నేటి శుభోదయ : వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ప్రజల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ డిమాండ్ చేశారు.ఎల్‌నినోను కేవలం వాతావరణ మార్పుగా కాకుండా రైతుల జీవనోపాధి, తాగునీటి భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే కీలక సవాలుగా ప్రభుత్వం పరిగణించాలని పేర్కొన్నారు. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్న తర్వాత స్పందించడం కాదని ముందస్తు ప్రణాళికతో నష్టాన్ని నివారించడం, ప్రజల ప్రాణాలు, జీవనోపాధిని కాపాడటం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావడంతో ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గితే రైతులు, వ్యవసాయ కూలీలు, పశుపోషకులు, గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటి నుంచే అప్రమత్తంగా వ్యవహరించకపోతే కరువు పరిస్థితులు, పంటల దిగుబడి తగ్గడం, తాగునీటి కొరత, భూగర్భ జలాల క్షీణత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని మాజీమంత్రి పువ్వాడ హెచ్చరించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీరు, సాగునీటి అవసరాలు ప్రధానంగా నాగార్జునసాగర్, గోదావరి జలాలు, మున్నేరు, వైరా, పాలేరు, కిన్నెరసాని వంటి జలవనరులపై ఆధారపడి ఉన్నాయని పేర్కొన్నారు. వర్షపాతం తగ్గి జలాశయాలకు ఆశించిన మేర నీటి ప్రవాహం లేకపోతే రాబోయే కాలంలో తాగునీటి, సాగునీటి సమస్యలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందన్నారు.చెరువులు, కాలువలు, పంపింగ్ వ్యవస్థలు, మిషన్ భగీరథ మౌలిక వసతులను ముందుగానే సిద్ధం చేయడంతో పాటు వర్షపు నీటి సంరక్షణ, చెరువుల పూడికతీత, జలాశయాల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. భూగర్భ జలమట్టాలు పడిపోయే అవకాశం ఉన్న గ్రామాలు, పట్టణాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ తాగునీటి వనరులు, అత్యవసర నీటి సరఫరా ప్రణాళిక సిద్ధం చేయాలని కోరారు. విద్యుత్ వినియోగం పెరగడంతో విద్యుత్ సరఫరాపై అదనపు భారం పడుతోందని చెప్పారు.వర్షాభావ పరిస్థితులకు అనుకూలమైన పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పంటల బీమా, వ్యవసాయ సలహా సేవలను అందుబాటులో ఉంచాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా పశుగ్రాస నిల్వలు, పశువులకు తాగునీటి ఏర్పాట్లు, పశువైద్య సేవలను ముందుగానే సిద్ధం చేయాలని కోరారు.ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అన్ని శాఖల సమన్వయంతో జిల్లా స్థాయిలో ప్రత్యేక ఎల్‌నినో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం సమీక్షించాలని వాతావరణ శాఖ హెచ్చరికలను ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేసే ముందస్తు హెచ్చరిక వ్యవస్థను బలోపేతం చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రభుత్వానికి సూచించారు.

పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ వంద శాతం జరగాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం, నేటి శుభోదయ : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయినట్లు, పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలు ఓటర్లచే పూరించి తిరిగి బిఎల్ఓకి ఇవ్వడం వంద శాతం జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలు వివరాలు, ఓటరుచే పూర్తిచేసిన మీదట తిరిగి బిఎల్ఓకు అప్పగించడం కీలకమని అన్నారు. ఓటరు వివరాలతో పూర్తిచేసిన ఫారాలు బిఎల్ఓ తీసుకున్న మీదట అట్టి ఫారాలు డిజిటలైజేషన్ చేస్తారని, ఇట్టి వారి పేర్లు మాత్రమే ఓటరు డ్రాఫ్ట్ రోల్ లో వస్తాయని అన్నారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో వివరాలు పూర్తి చేసి అందించని ఓటరు పేర్లు డ్రాఫ్ట్ రోల్ లో వుండే విధంగా ప్రతి ఒక్క ఓటరు తమ ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి అందించాలని, ఈ ప్రక్రియలో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని పూరించిన పిదప తిరిగి స్వీకరించి ఆన్లైన్లో నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. ఈ దశలో బూత్ లెవల్ ఏజంట్ లు ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి, బూత్ స్థాయి అధికారులకు అందజేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 99.07 శాతం పూర్తయినట్లు, కేవలం 3744 మంది ఓటర్లకు సంబంధించి అందుబాటులో లేకపోవడం, వివరాలు ట్రెస్ కాకపోవడంతో పంపిణీ కాలేదని కలెక్టర్ తెలిపారు.

ఇప్పటివరకు 31.57 ఎన్యుమరేషన్ ఫారాలు ఓటరుచే వివరాలు పూరించిన మీదట తిరిగి తీసుకున్నట్లు, డిజిటలైజేషన్ ప్రక్రియ చేపడుతునట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ) క్రీయాశీలకంగా ఉండి, వివరాల సేకరణలో సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులు భూక్యా శ్యామసుందర్ నాయక్, వి. రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, కె. వెంకట్ రావు, మంకెన రమేష్, ఆల్ల రాంబాబు, కోడిరెక్క ఉమాశంకర్, బిఆర్ఎస్వి ప్రతినిధి లింగనబోయిన సతీష్ బాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పసుమర్తి శ్రీనివాస్, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఎం పార్టి ప్రతినిధి డి. తిరుపతి, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరి వీరబాబు, బీఎస్పీ పార్టీ ప్రతినిధి చెరుకుపల్లి నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

- తుంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం, నేటి శుభోదయ :

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సిఫారసుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ జరిగింది. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 75 మంది లబ్ధిదారులకు సుమారు రూ.27 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి లబ్ధిదారులకు ఈ చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు, ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలా మారిందని, మంత్రి పొంగులేటి చొరవతో ఉమ్మడి జిల్లాలోని ఎందరో నిరుపేదలకు వైద్య, ఆర్థిక సాయం అందుతోందని

తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పల్లెల ప్రగతి కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి

అవగాహన సదస్సులో కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, నేటి శుభోదయ :

గ్రామాల సంపూర్ణ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై సర్పంచ్ లు,గ్రామ సచివాలయ కార్యదర్శులకు బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో అవగాహన సదస్సు నిర్వహించారు.స్వచ్ఛ భారత్ మిషన్ అమలు,పన్ను వసూళ్లు,తడి,పొడి చెత్త,హానికారక,సానిటేషన్ వ్యర్థాల సేకరణ,వీబీ జీ రాంజీ అమలు తీరు,మౌలిక వసతులు,సదుపాయాల కల్పన,వాటర్ షెడ్ కార్యక్రమాల అమలు,లింకు రోడ్లు,సీ.సీ రోడ్ల నిర్మాణాలు,వీధి దీపాల నిర్వహణ,నిధుల వినియోగం,వన మహోత్సవం,తాగు నీటి సరఫరా పర్యవేక్షణ,పాఠశాలలు,అంగన్వాడీలు,ఆసుపత్రులు,ఇతర ప్రభుత్వ సంస్థల నిర్వహణ తీరుతెన్నుల పరిశీలన,పెన్షన్ల పంపిణీ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు మార్గనిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ....ప్రజా సమస్యలను గుర్తిస్తూ,వాటి పరిష్కారం కోసం గ్రామ సర్పంచ్ లు,కార్యదర్శులు పరస్పర సమన్వయంతో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని,తద్వారా సంబంధిత అధికారులు,సిబ్బందితో నిర్దేశిత పద్ధతిలో సమస్యల పరిష్కారానికి కృషి చేయవచ్చని సూచించారు.ఏ గ్రామానికి ఏం అవసరం ఉంది అన్న వివరాలను ప్రభుత్వం తెలుసుకునేందుకు,తద్వారా అవసరమైన నిధులు,తగిన వనరులను సమకూర్చేందుకు గ్రామ పంచాయతీల సమగ్ర ప్రణాళిక దోహదపడుతుందని తెలిపారు.ప్రాధాన్యత క్రమంలో పనులను గుర్తిస్తూ,2026 – 2029 కాల పరిమితితో కూడిన మూడు సంవత్సరాలకు సంబంధించి ప్రణాళిక తయారు చేయాలని సూచించారు.స్థానికంగా అందుబాటులో ఉన్న వనరుల ద్వారా ఆదాయ మార్గాలను పెంపొందించుకోవాలని అన్నారు.అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర

అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని హితవు పలికారు.ప్రజల అవసరాలను గుర్తిస్తూ,ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత అధికారులు,ప్రజాప్రతినిధులపై ఉందని గుర్తు చేశారు.తాగునీరు,పారిశుధ్యం,రహదారులు,విద్య,వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఏవైనా లోటుపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.నిధులు,విధులను సక్రమంగా వినియోగిస్తూ,అందరి సమన్వయంతో గ్రామాల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు.దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణాలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని,సమగ్ర ప్రణాళికలు రూపొందించుకుని,తదనుగుణంగా ముందుకు వెళ్తే పల్లెలన్ని సంపూర్ణ ప్రగతితో వికసిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు,ట్రైనీ కలెక్టర్ సురేష్,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు,జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,డీ.ఆర్.డీ.ఓ సాయన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలు, సర్పంచ్లు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

పండితాపురంలో ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

కామేపల్లి, నేటి శుభోదయ : కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో డాక్టర్ వైయస్సార్ 77వ జయంతి వేడుకలు కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, తోటకూరి శివయ్య వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, కేకు కట్ చేసి, స్వీట్లు పంచుకుని ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల గుండెచప్పుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని, అవి దేశంలోనే చారిత్రాత్మకంగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారిన తరుణంలో రికార్డు స్థాయిలో 1500 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, తిరిగి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. వైయస్సార్ సీఎం అయిన వెంటనే ముఖ్యంగా పేద ప్రజల కనీస అవసరాలు కూడు గుడ్డ తిండి, ఆరోగ్య సంక్షేమాన్ని, విద్య వైద్యం గుర్తించి ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇప్పించి రూపాయికిలో బియ్యాన్ని ఇప్పించడం జరిగిందని, మేనిఫెస్టోలో రైతులకు, విద్యార్థులకు ఇచ్చిన మాట కు కట్టుబడి ఉచిత విద్యుత్తు తో పాటు ఫీజు రియంబర్స్మెంట్ కొన్ని లక్షల మందిని డాక్టర్లను ఇంజనీర్లను చేసిన ఘనత వైయస్సార్ కే ద క్కిందని అన్నారు. అన్నదాతగా, జీవన దాతగా జలయజ్ఞం ద్వారా అనే ప్రాజెక్టులు కట్టి సాగునీరు ప్రతి ఒక్కరికి అందేటట్లుగా చేసి అన్నదాతగా పేరుగాంచినారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గబ్రు నాయక్, కొమ్మినేని పుల్లయ్య, ఓబీసి సెల్ జిల్లా సభ్యులు చల్లా మల్లయ్య, ధరావత్ లాలు, పాటిబండ్ల ప్రసాదు బాదావత్ నాగరాజు, రాయల లక్ష్మయ్య దొడ్డిగర్ల సుందరం కాట్రాల వీరబాబు, పుచ్చకాయల అప్పారావు రుద్ర హనుమంతరావు బొడ్డు లక్ష్మీనారాయణ, భుక్య సుమన్, ఉప్పుగండ్ల భద్రరావు జక్కంపూడి వెంకటేశ్వర్లు, శీలం పుల్లయ్య, సత్తి వీరబాబు సాధన కోటయ్య రేగళ్ల శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ వద్దిరాజును ఆహ్వానించిన పట్నం మనోహర్

హైదరాబాద్, నేటి శుభోదయ : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను శారద ఎడ్యుకేషనల్ సోసైటీ ఛైర్మన్ డాక్టర్ పట్నం కమల మనోహర్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తమ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున ఈనెల 19వతేదీన రవీంద్రభారతిలో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఎంపీ రవిచంద్ర ను మనోహర్ ఆహ్వానించారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, పాత్రికేయులు, కళాకారులను సన్మానించనున్నట్లు మనోహర్,సోసైటీ సభ్యులు మంద స్వామిదాస్, వెంకటేష్ గౌడ్, వెంకటేష్ యాదవ్ తెలిపారు.

రూ.4 కోట్ల నిధులతో సంగారెడ్డి మున్సిపాలిటీలో సిసి రోడ్ పనులను ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి, నేటి శుభోదయ : టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి బుధవారం సంగారెడ్డి మున్సిపాలిటీ లో రూ. 4 కోట్లతో చేపట్టిన సిసి రోడ్ పనులను ప్రారంభించారు. 11 వ వార్డు లోని శిల్పా వెంచర్ సిసి రోడ్ పనులను ప్రారంభించారు. అనంతరం 33 వ వార్డు, 28 వార్డుల్లో సిసి రోడ్ పనులను సైతం ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ జగ్గారెడ్డి సహకారం తో సంగారెడ్డి మున్సిపాలిటీ లో పనులు ప్రారంభమవుతున్నాయని, రానున్న కాలంలో మరిన్ని నిధులతో సంగారెడ్డి లో ప్రతీ వార్డ్ లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామన్నరు.ఈ కార్యక్రమం లోమున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డి ఈ రఘు రాథోడ్,, బ్లాక్ ప్రెసిడెంట్ జార్జ్, నాయకులు కూన సంతోష్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్ , నాయకులు మహేష్, రవి నాయక్, తులసి రామ్, దశరథ్ రెడ్డి, శైలేష్ రెడ్డి, శ్రీశైలం, సతిశ్ రెడ్డి, నవాజ్, అశ్విన్, కో ఆప్షన్ సభ్యులు బబ్బు, తదితరులు పాల్గొన్నారు.

మంగాపురం తండా రూపురేఖలు మారుస్తా

నేలకొండపల్లి , నేటి శుభోదయ :

మంత్రి శ్రీనివాస్ రెడ్డి చొరవ తో మంగాపురం తండా పంచాయతీని రూపురేఖలు మార్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సర్పంచ్ దీరావత్ అశోక రాణి పేర్కొన్నారు. మండలం లోని మంగాపురం లో నూతనంగా మంజూరైన సీసీ రోడ్ల కు బుధవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పంచాయతీల అభివృద్ధికి మంత్రి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక కార్యచరణ రూపొందించారని పేర్కొన్నారు. గత పదేళ్లలో అభివృద్ధి ని బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కన పడేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత నే అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తో పాలేరు నియోజకవర్గంలో పనులు శర వేగంగా సాగుతున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తారన్నారు. గుడిసె లేని గ్రామాలను తయారు చేయటమే మంత్రి శ్రీనివాసరెడ్డి లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతీ రహదారి కి బీటీ, సీసీ లు వేయటమే ప్రభుత్వం ఉద్దేశ్యమ న్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలి

- జిల్లా అధికారులతో కలెక్టర్ దీపక్ తివారి సమీక్ష

వికారాబాద్ , నేటి శుభోదయ : జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా మహాసభను గురువారంభారీ ఎత్తున నిర్వహిస్తు న్నామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే పైసల్, జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి , జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్తెలిపారు. ఈ మహాసభకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో పాటు ఎంపీలు రఘునందన్ రావు సురేష్ షెట్కార్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ టి జి ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో పాటు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఈ సమావేశానికి హాజరవుతున్నట్లు వివరించారు.రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ కూడా పాల్గొంటున్నారని చెప్పారు.ప్రతి జర్నలిస్టు సంక్షేమమే లక్ష్యంగా ఈ మహాసభను జరుపుతున్నట్లు వారు తెలిపారు. సంగారెడ్డి జిల్లాకు గొప్ప చరిత్ర ఉందని, సంగారెడ్డి జర్నలిస్టులు పోరాట యోధులని అన్నారు. గతంలో జర్నలిస్టులను ఇబ్బంది పెట్టిన వారిపై నిరంతరం పోరాటం చేశామని చెప్పారు.అదే సమయంలో ప్రతి జర్నలిస్టు సంక్షేమానికి తమ సంఘం పాటుపడిందని వెల్లడించారు.జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం లక్ష్యంగా ఈ సభను నిర్వహిస్తున్నామని అన్నారు. చాలామంది అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇంకా రాలేదని, హెల్త్ కార్డు సమస్య ఇంకా పెండింగ్ లోనే ఉందని చెప్పారు. ఉద్యోగ భద్రత కూడా లేకుండా పోయిందని అన్నారు. వీటన్నిటిపై తమ సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల పక్షాన అలుపెరుగకుండా పోరాడుతున్నామని వివరించారు. గతంలో తమ యూనియన్ పోరాట ఫలితంగానే గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు వచ్చాయని, బస్సు పాసులు అందాయని, ఇంటి స్థలాలు కూడా చాలా మందికి ఇప్పటికే వచ్చాయని పేర్కొన్నారు.మిగిలిన వాళ్లకు కూడా సంక్షేమ ఫలాలు అందాలంటే యూనియన్ ను మరింత బలోపేతం చేయాల్సి ఉన్నదని చెప్పారు. ఐక్య పోరాటాలు మాత్రమే శరణ్యం అని అన్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు పాత్రికేయులకు పదివేల చొప్పున ఆర్థిక సాయం అందజేశామని ప్రకటించారు. జిల్లాలోని పాత్రికేయుల సమస్యల పరిష్కారమే తమ యూనియన్ లక్ష్యం అని వెల్లడించారు. అంతేకాకుండా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న మధ్య తరహా పత్రికలు, ఉర్దూ పత్రికలు,కేబుల్ టీవీ, ఫోటోగ్రాఫర్లు ,వీడియో గ్రాఫర్లు దశాబ్దాలుగా ఈ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్నారని అన్నారు. వారందరికీ ఈ మహాసభ ద్వారా భరోసా కల్పించనున్నట్లు చెప్పారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థలం, హెల్త్ కార్డు, అక్రిడేషన్ కార్డులను సాధించడం జరుగుతుందన్నారు. మహాసభ నిర్వహణకు ఆహ్వాన కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీ, ఫుడ్ కమిటీ, వేదిక అలంకరణ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. గురువారం ఉదయం 11 గంటలకు ఖచ్చితంగా సమావేశం ప్రారంభం అవుతుందని అన్నారు.అన్ని మండలాల నుంచి నియోజకవర్గ కేంద్రాల నుంచి పెద్ద ఎత్తున పాత్రికేయులు తరలి కావాలని కోరారు. ఈ మేరకు ఆయా ప్రాంతాలలో సమన్వయం చేసుకోవాల్సిం దిగా విజ్ఞప్తి చేశారు. అన్ని విభాగాల జర్నలిస్టుల ఐక్యతకు పాటుపడుతూ, వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని వివరించారు.

పిఆర్సీ వెంటనే అమలు చేయాలి

ఖమ్మం, నేటి శుభోదయ :

టిఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండ లంలోని పలు పాఠశాలలను సందర్శించి సంఘ సభ్యత్వం నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పిఆర్సీ నివేదిక బహిర్గత పరిచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యో గులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇవ్వాల్సిన కరువు భత్యం (డిఏ) ఆరు వాయిదాల బకాయి వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పాఠశాలను ఆదర్శవంతంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక పాఠశాలల్లో తరగ తికొక టీచర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం తీసుకున్న పాఠశాలల మూసివేత నిర్ణయం సరికాదని, 27 వేల పాఠశాలలను 4 వేలకు కుదించడం అంటే ఎంతో మంది పేద పిల్లలకు చదువు అందకుండా చేయడమే అవుతుంది. ఈ నిర్ణయం వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సామాజిక భద్రతకు పెను

ముప్పుగా పరిణమించిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు, కాంట్రాక్టు ఉద్యోగులకు ఎన్నికల మేని ఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా అన్ని సమస్యలు పరిష్కరించాలని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, కేజీబీవీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అందరికీ హెల్త్ కార్డులు ద్వారా మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షమీ, భాస్కర్, సుధాకర్ ,సర్వర్ బాబు , హనుమంతరావు, సైదులు, వెంకట్రావు, నరేష్, శ్రీహరి, అనిత ,రామకృష్ణ, జరీనా, కృష్ణార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ధర్వల్లి దుబ్బాక ZPHS లో సీతాయిపేట అంగన్వాడీ లో

మధ్యాహ్న భోజనం పరిశీలన

నిజామాబాద్ , నేటి శుభోదయ :

ధర్వల్లి మండలం దుబ్బాక గ్రామంలోని ZPHSలో ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలు తీరును స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారం అందేలా సంబంధిత అధికారులు, వంట సిబ్బంది నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ధర్వల్లి మండలం సితాయిపేట్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను సర్పంచ్ చెప్పాల భూమేష్, ఉప సర్పంచ్ చంద్రకాంత్ శనివారం పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. గుడ్లు, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని సర్పంచ్ సూచించారు.

జగన్నాథ రథయాత్రకు భక్తులు తరలిరండి

అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్, నేటి శుభోదయ :

ఇస్కాన్ జగన్నాథ రథయాత్రకు భక్తులు భారీగా తరలిరా వాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పిలుపుని చ్చారు.ఇస్కాన్ కంటేశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....నగరంలోని కంటేశ్వర్ ఆలయం నుంచి ఈ నెల 24న రథయాత్ర ఉంటుందన్నారు.ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించే రథయాత్రలో ఇందూరు భక్తులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఒకప్పుడు కొన్ని ప్రాంతాలకే..పరిమితమైన ఇస్కాన్ సేవలు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా విస్తరించాయని కొని యాడారు.నీలకంఠేశ్వరాలయం నుంచి ప్రారంభమయ్యే రథయాత్ర నగరంలోని ప్రధాన వీధుల గుండా తిరిగి కంటేశ్వర్ లోని శ్రీరామ గార్డెన్ కు చేరుకుంటుందన్నారు.ఇస్కాన్ కంటేశ్వర వ్యవస్థాపక

అధ్యక్షుడు రామానంద రాయి గౌరదాస ప్రభు జి,నిత్య చాంద్ ప్రభుజి,బలరాం ప్రభు జి,బిజెపి కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మి నారాయణ,బెల్లాల్ శశాంక్,సీనియర్ నాయకులు స్వామి యాదవ్,రఘుపతి గౌడ్,రోహిత్ ప్రబుజీ,సునీల్ ప్రభు జి,భా ర్గవ్ ప్రభుజి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభ ను విజయవంతం చేయాలి

నేలకొండపల్లి, నేటి శుభోదయ :

ఈ నెల 10 న జగన్నాధపురంలో జరిగే సీఎం రేవంత్రెడ్డి సభ ను విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాల యంలో బుధవారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... మండలం నుంచి స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతుల ను తరలింపు విషయంలో ఆయా శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు తీసుకోవాలని సూచించారు. ప్రతీ బస్సు కు ఒక ఇంచార్జీని నియమించా లని సూచించారు. బస్సులు ప్రారంభం నుంచి తిరిగి గమ్యం చేరే వరకు ఇంచార్జీలు బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. మండలం నుంచి పెద్ద ఎత్తున తరలించాలని సూచించారు. గ్రామాలలో గ్రామ దీపికలతో విస్తృతంగా ప్రచారం చేయించాలని సూచించారు. గురువారం జరిగే

సమ్మేళనం కు మండలం నుంచి మూడు బస్సులు సిద్ధం చేసినట్లు తెలిపారు. కావునా రైతులు సకాలంలో బస్సు ల వద్దకు చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ కార్యదర్శి యం.శ్రీనివాసరావు, ఐకేపీ ఏపీఎం సురేందర్, మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవో అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం, నేటి శుభోదయ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు.జ్వరం, జలుబు, దగ్గు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు రెండు నుంచి మూడు రోజుల పాటు కొన సాగితే వాటిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను సందర్శించి వైద్య పరీక్షలు చేయించు కోవాలని కలెక్టర్ తెలిపారు. స్వీయ చికిత్సకు పాల్పడకుండా వైద్యుల సూచనల మేరకు చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధులు తీవ్రం కాకుండా నివారించవ చ్చని అన్నారు. సీజనల్ వ్యాధుల నివార ణలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిస రాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఇళ్ల పరిస రాల్లో నీరు నిల్వ ఉండే పరిస్థితులను పూర్తిగా నివారించాలని, నిల్వ నీటిలోనే దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా, చికన్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఇళ్లలో ఉపయోగించకుండా ఉన్న పాత టైర్లు, పాత ఎయిర్ కూలర్లు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, డబ్బాలు, బకెట్లు, ఇతర పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా తరచూ పరిశీలించి శుభ్రం చేయాలని సూచించారు. ఇంటి నీటి ట్యాంకులను కూడా క్రమం తప్పకుండా శుభ్రం చేయడంతో పాటు మూతలు వేసి ఉంచాలని తెలిపారు. పరిసరాలను పరిశు భ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు, స్థానిక సంస్థలు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు.జ్వరం, జలుబు, ఒళ్లునొప్పులు,

తలనొప్పి లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి లేదా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య సేవలు పొందాలని, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా తమ కుటుంబాన్ని, సమాజాన్ని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా కాపాడవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఎంపీ వద్దిరాజును సత్కరించిన

సర్థార్ పుటం, కొత్త సీతారాములు

హైదరాబాద్, నేటి శుభోదయ : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్థార్ పుటం పురుషోత్తమ రావు, ఖమ్మం జిల్లా గౌరవాధ్య క్షులు కొత్త సీతారాములు సత్కరించారు. ఎంపీ,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు రవిచంద్రను బుధవారం సాయంత్రం పురుషోత్తమ రావు, సీతారాములు మర్యాదపూర్వకంగా కలిసి కండువాతో సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి : బుచ్చిబాబు

ఖమ్మం, నేటి శుభోదయ :
దేవాలయాల అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామని ఛైర్మన్ మందా బుచ్చిబాబు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా, రఘునాధపాలెం మండలం, రఘునాథ పాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ బాలాంజనేయ స్వామి దేవస్థానం ఛైర్మన్ మందా బుచ్చిబాబు ఆధ్వర్యంలో మన గుడి పురోహితులు హరీష్ శర్మ సమక్షంలో స్వామివారి దేవస్థానం నందు "ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇంగువ రామకృష్ణ "చేత "పురాణపండ శ్రీనివాస్" "నన్నేలు నా స్వామి" పుస్తక ఆవిష్కరణ చేయడం జరిగింది.స్వామివారి భజన కార్యక్రమానికి హాజరయ్యే భక్తులందరికీ పుస్తకాలు వితరణ చేయడం జరిగింది. రఘునాధపాలెం చరిత్రలో ఎప్పుడు లేని విధంగా గుడిలో గీతా పారాయణం లో 50 సంవత్సరాలు అనుభవజ్ఞులైన వారి చేత, భగవద్గీత హనుమాన్ చాలీసా, మణిదీపం, పారాయణం చేయించ డాన్ని చూసి చాలా ఆనందాన్ని కలిగించిందని, హిందూ ధర్మాన్ని, మన సాంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుకోవడం మన అందరి బాధ్యతని మన గుడి ఛైర్మన్ మందా బుచ్చిబాబు ఇలాంటి కార్యక్ర మాలను నిర్వహిస్తున్నది చూసి చాలా సంతోషం కలిగించింది. దీని వలన ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మికత, మానసిక పరివర్తన, భక్తి భావం,

భక్తిశ్రద్ధలతో మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఈ గుడికి వచ్చే భక్తులందరికీ కూడా త్వరలో " భగవద్గీత" పుస్తకాలు ఇచ్చే విధంగా ఏర్పాటు చేస్తానని కార్యక్రమంలో చెప్పడం జరిగింది. ఈ కార్యక మంలో చావా సరోజినీ, తక్కెలపాటి లక్షి , నల్లమోతు కవిత, కన్నేటి రజిత, కన్నేటి పూర్ణయ్య, మైలవరపు రాంబద్రయ్య, భాజా మియా, అక్కి సహదేవు, అక్కి మల్లయ్య, తక్కెళ్ళ పాటి పద్మ, రమణ, పరమే శ్వరి, తన్నీరు వినోద, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దమ్మన్నపేటలో పారిశుధ్య పనులు

తలకొండపల్లి, నేటి శుభోదయ : కురిసిన కొద్దిపాటి వర్షానికే రోడ్లపై నిలిచిన నీటిని, డ్రైనేజీలను ధర్మల్లి మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ఆదివారం సర్పంచ్ వసంత రమేష్ దగ్గరుండి శుభ్రం చేయించారు. అనంతరం దోమల నివారణకు డ్రైనేజీల వద్ద రసాయన మందులను స్ప్రే చేయించారు.ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు మురికి కాలువలలో వ్యర్థ పదార్థాలను, గాజు సీసాలను వేసి కాలువలను పూడ్చవద్దని, పారిశుధ్య రక్షణకు సహకరించాలని సూచించారు.

గంజాయి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు సారా చుక్క లేకుండా చేయటమే లక్ష్యం - ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ వి.సోమిరెడ్డి

నేలకొండపల్లి, నేటి శుభోదయ :
గంజాయి రవాణా లేకుండా జిల్లా సరిహద్దులలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ వి.సోమిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో ప్రారంభం కు సిద్ధంగా ఉన్న నేలకొండపల్లి ఎక్సైజ్ కార్యాలయం భవనం ను సందర్శించారు. ప్రారంభం కు.సంబంధించిన ఏర్పాట్లు ను పరిశీలించారు. తక్షణమే సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, వారం రోజులలో ప్రారంభించాలని ఆదేశించారు. అనంతరం ఎక్సైజ్ స్టేషన్ ను తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు.సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడారు... ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని గంజాయి ఎట్టి పరిస్థితులలో రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా సరిహద్దులలో ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. బోర్డర్ లో మొబైల్ టీమ్ లు నిత్యం పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సారా చుక్క లేకుండా చేయటమే శాఖ లక్ష్యమని పేర్కొన్నారు. ఎక్కడైనా సారా తయారీ, విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఇస్తే తక్షణమై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో బైండోవర్ లపై ప్రత్యేక

దృష్టి సారించినట్లు తెలిపారు. బైండోవర్ ను ఉల్లంఘిస్తే జైలు శిక్ష మరియు రూ.1 లక్ష జరిమానా తప్పదని హెచ్చరించారు. గతంలో బెల్లం విక్రయాలు చేసిన వారి ప్రాంతాలను రెగ్యూలర్ గా తనీఖీలు చేస్తామన్నారు. మాదక ద్రవ్యాల విక్రయాలను అడ్డుకునేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ రమేష్ ఉన్నారు.

జగన్నాథ రథయాత్రకు భక్తులు తరలిరండి - అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

నేలకొండపల్లి, నేటి శుభోదయ : గంజాయి రవాణా లేకుండా జిల్లా సరిహద్దులలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ వి.సోమిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో ప్రారంభం కు సిద్ధంగా ఉన్న నేలకొండపల్లి ఎక్సైజ్ కార్యాలయం భవనం ను సందర్శించారు. ప్రారంభం కు.సంబంధించిన ఏర్పాట్లు ను పరిశీలించారు. తక్షణమే సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, వారం రోజులలో ప్రారంభించాలని ఆదేశించారు. అనంతరం ఎక్సైజ్ స్టేషన్ ను తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడారు... ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని గంజాయి ఎట్టి 'పరిస్థితులలో రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా సరిహద్దులలో ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. బోర్డర్ లో మొబైల్ టీమ్ లు నిత్యం పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సారా చుక్క లేకుండా చేయటమే శాఖ లక్ష్యమని పేర్కొన్నారు. ఎక్కడైనా సారా తయారీ, విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఇస్తే తక్షణమై చర్యలు తీసుకుంటామని హెచ్చరిం

చారు. జిల్లాలో బైండోవర్ లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. బైండోవర్ ను ఉల్లంఘిస్తే జైలు శిక్ష మరియు రూ.1 లక్ష జరిమానా తప్పదని హెచ్చరించారు. గతంలో బెల్లం విక్రయాలు చేసిన వారి ప్రాంతాలను రెగ్యూలర్ గా తనీఖీలు చేస్తామన్నారు. మాదక ద్రవ్యాల విక్రయాలను అడ్డుకునేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ విలేకర్ల సమావే శంలో నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ రమేష్ ఉన్నారు.

కూకట్‌పల్లిలో త్రినాథ్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ ఫిట్‌నెస్ అకాడమీ నూతన శాఖ ప్రారంభం

కూకట్పల్లి, నేటి శుభోదయ : కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లో త్రినాథ్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ ఫిట్‌నెస్ అకాడమీ నూతన శాఖ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై అకా డమీని ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, స్వీయరక్షణ నైపుణ్యాలను పెంపొందించడంలో మార్షల్ ఆర్ట్స్ కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. నేటి సమాజంలో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక దృఢత్వం కూడా ఎంతో అవసరమని, అందుకు ఇలాంటి ఫిట్‌నెస్, మార్షల్ ఆర్ట్స్ అకాడమీలు దోహదపడతాయని పేర్కొన్నారు.అకాడమీలో శిక్షణ పొందుతున్న చిన్నారులు, విద్యార్థులు ప్రదర్శించిన కరాటే, కిక్‌బాక్సింగ్ విన్యాసాలను వీక్షించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు వారి ప్రతిభను అభినందిం చారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి తెలంగా ణతో పాటు దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.అకాడమీ వ్యవ స్థాపకుడు త్రినాథ్‌ను అభినందిస్తూ, యువతను ఆరోగ్యవంతమైన, క్రమశి క్షణతో కూడిన జీవితానికి తీర్చిదిద్దే ఈ ప్రయత్నం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో అకాడమీ శిక్షకులు, క్రీడాకారులు, తల్లిదం డ్రులు, స్థానిక ప్రముఖులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం విజయవంతం కోసం కన్వర్జెన్స్ సమావేశం నేడు

షాద్ నగర్, నేటి శుభోదయ : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం–2026 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు రేపు (జూలై 9) ఉదయం 10:30 గంటలకు కొత్తూరు ఎంపీడీవో కార్యాలయంలో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించనున్నట్లు కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి తెలిపారు ఈ సమావేశానికి విద్యాశాఖ నుంచి మండల విద్యాధికారి ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఐసీడీఎస్ శాఖ నుంచి సీడీపీఓతో పాటు అన్ని సూపర్వైజర్లు ఐడీపీఓ అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారుసమావేశంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహణకు సంబంధించిన మైక్రో ప్లానింగ్ శాఖల వారీగా బాధ్యతల స్పష్టీకరణ నివేదికల సమర్పణ విధానం లక్ష్యాల సాధన వంటి అంశాలపై సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడంలో సంబంధిత శాఖల సమన్వయం ఎంతో కీలకమని అందువల్ల అన్ని శాఖల అధికారులు సమయానికి హాజరై సహకరించాలని కొత్తూరు పీహెచ్సీ వైద్యాధికారి విజ్ఞప్తి చేశారు

ఘనంగా మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు

ఏన్కూరు, నేటి శుభోదయ :
దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలను ఏన్కూర్ మండల కేంద్రంలో ప్రధాన సెంటర్లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.... ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన మహానేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అని, రైతులకు ఉచిత విద్యుత్ ,పేదలకు ఆరోగ్యశ్రీ, బడుగు ,బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇల్లు, 108 అంబులెన్స్, 104 వైద్య సేవలు అందించిన మహా నేతని కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పేదలకు వెలుగులు నింపిన గొప్ప నేతని ,ప్రతి వర్గానికి సంక్షేమం కోసం కృషిచేసిన మహా నీయుడు చరిత్ర లో నిలిచిపోతారని, ఆయన ఆశయాలను కొనసాగించడమే కాంగ్రెస్ పార్టీ కర్తవ్యం గా ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లాలూ నాయక్, మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు, చందులాల్ నాయక్, రేపల్లెవాడ సర్పంచ్ సురేష్ నాయక్, సూర్య తండ సర్పంచ్ రామకోటి, రాజలింగాల సర్పంచ్ నవీన్, మేడ ధర్మారావు, గాలిబ్,మాలోతు నరసింహారావు, చిన్న స్వామి, నన్నే ఖాన్ మజీద్ ఖాన్, పూర్ణకంటి మైసరావు,, పంతగాని నరేష్, సీతారాములు , నిమ్మల నరేందర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వాజ్పేయి నగర్ ఆర్యూబీ పనులకు రంగం సిద్ధం

నేరేడ్ మెట్, నేటి శుభోదయ : వాజ్పేయి నగర్–నేరేడ్మెట్ రైల్వే అండర్బ్రిడ్జి (ఆర్యూబీ) నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ రాకపోకల ఏర్పాట్లపై అధికారులు కసరత్తు ప్రారంభించారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచనల మేరకు బుధవారం రైల్వే అధికారులు, మల్కాజిగిరి మండల రెవెన్యూ అధికారి, స్థానిక నాయకులు పనులు జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు. నిర్మాణ సమయంలో వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో బద్దం పరుశురాం రెడ్డి, ఎంకన్న, మురుగేష్, చంద్రమౌళి, రాము యాదవ్, జీకే హన్మంత్ రావు, బాలకృష్ణ గుప్తా, గంగాధర్, వెంకట్తో పాటు స్థానిక కాలనీవాసులు సుజాత, కృష్ణ, వెంకటయ్య, భాగ్య, రాజు, శ్రీకాంత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

స్ట్రీట్ ఫుడ్ వ్యాపారులతో సరదాగా ముచ్చటించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి, నేటి శుభోదయ : అందోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ SiR అవగాహన కార్యక్రమంతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనేదుకు వెళ్తున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంగారెడ్డి శివారులోని జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ స్ట్రీట్ ఫుడ్ స్టాల్ను సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడి వ్యాపారులతో ఆప్యాయంగా మాట్లాడిన ఎమ్మెల్యే, రోజుకు ఎంత వ్యాపారం జరుగుతోంది.. వ్యాపారం ఎలా సాగుతోంది.. ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. అని అడిగి తెలుసుకున్నారు. చిన్న వ్యాపారుల సమస్యలు, వారి జీవనోపాధిపై ఆసక్తిగా వివరాలు తెలుసుకోవడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.తన ఫుడ్ స్టాల్కు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రావడం పట్ల వ్యాపారి ఆనందం వ్యక్తం చేశారు... MLA ప్రస్తుత ప్రభుత్వం పనితీరు ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. వ్యాపారి అసంతృప్తి వ్యక్తం చేశారు. “ఈ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అంచనాలను అందుకోలేక పూర్తిగా విఫలమైంది. ప్రస్తుతం ఏ వర్గం ప్రజలు కూడా సంతృప్తిగా లేరని ,కేసీఆర్ పాలనలో అమల్లోన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయి. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందనే నమ్మకం ఉంది” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, లాడే మల్లేశం, మసూద్, శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండున్నర కోట్ల ఐదు లక్షల అభివృద్ధిలో భాగంగా
సిసి రోడ్డు పనులు ప్రారంభించిన టిజి ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి, నేటి శుభోదయ : టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో సదాశివపేట మండల అభివృద్ధి కొరకు NREGS నిధులు 2,5 రెండు కోట్ల ఐదు లక్షల నిధులుతొ పెద్దాపూర్ గ్రామంలో NREGS నిధులతో 15, లక్షలతో సిసిరోడ్డు పనులను ప్రారంభించిన TGIIC చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలోCDC చైర్మన్ గడీల రామ్ రెడ్డి గారు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ గారు, గ్రామ సర్పంచ్ మనీషా బాలరాజ్ గౌడ్, ఉప సర్పంచ్ సందీప్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎం మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు బి అరుణ్ , నాయకులు చింటూ గౌడ్, నర్సింలు, బిక్షపతి, ప్రకాష్ ,నరహరి గౌడ్, మహేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యనే ఆయుధంగా చేసుకొని ఉన్నతంగా ఎదగాలి - ఎంఈఓ మనోహర్

రాజేంద్ర నగర్, నేటి శుభోదయ : ఎమ్మార్పీ ఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అణగారిన,పేద వర్గాల కోసం పోరాడే ఉద్యమకారుడు,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టిన రోజు సందర్భంగా షాద్ నగర్ ప్రభుత్వ ప్రాథమి క పాఠశాల (చిన్నకుంట బడి) ఎంఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో నాయకులు విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఎంఈఓ మనోహర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రంగా రెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మనోహర్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యనే ఆయుధంగా చేసుకుని ఉన్నతంగా ఎదగాలని అన్నారు.ప్రజల కోసం పోరాడే ఉద్యమకారుడు మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులను పంపిణీ చేయడం అభినందనీయ మని పేర్కొన్నారు.విద్యార్థులే కాదు ప్రజల కోసం ఉద్యమకారులుగా పోరాడి ఆరోగ్యశ్రీ, పెన్షన్ పెంపు,రేషన్ కోట బియ్యం పెంపు లాంటి పేదలకు ఉపయోగపడే పథకాలను సాధించిపెట్టిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కు ఉన్నదని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ.. చదువు విలువను గ్రహించి లక్ష్యం పెట్టుకుని విద్యార్థులు బాగా చదవాలని కోరారు.విద్య ద్వారానే మార్పు సాధ్యం కాబట్టి క్రమశిక్షణ,పట్టుదలతో చదివి గొప్ప స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు.పేద వర్గాల పిల్లల భవిష్యత్తును మార్చడం కోసం,చదువు విలువను పెంచడం కోసమే ఎమ్మార్పీఎస్ విద్యా ప్రాముఖ్యత మాసంగా పెట్టుకొని చైతన్యం చేస్తున్నామని చెప్పారు.అణగారిన వర్గాల పిల్లలు ఉన్నతంగా ఎదిగేలా, ఉద్యోగాలు సాధించేలా విద్యా,విజ్ఞానము, నైపుణ్యం సృజనాత్మకతలను ఆయుధాలుగా చేసుకొని చదువు కోసం,ప్రజల సంక్షేమం కోసమే కృషిచేస్తామని అన్నా రు. ఈ కార్యక్రమంలో ఎం ఇ ఎఫ్ సీనియర్ జాతీయ నాయకులు సాయన్న సార్, ఎర్రోళ్ల సురేష్, లింగారం లక్ష్మయ్య అడ్వకేట్భూషణ్ కుమార్,ఆనంద్,పెంట నోళ్ల భూషణ్ కుమార్,సిద్ధార్థ,మానుగంటి శీను,స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జులై 10 రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ను జయప్రదం చేయండి..
- టి. నితీష్ ధర్మతేజ, ఏఐఎస్ఎఫ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం సమితి..

శేరిలింగంపల్లి, నేటి శుభోదయ :
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడానికి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నా యని ఏఐఎస్ఎఫ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం సమితి నాయకుడు టి. నితీష్ ధర్మతేజ తీవ్రంగా విమర్శించారు.విద్యను కార్పొరేట్ శక్తులకు అప్పగించడం, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించకపోవడం, ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయకపోవడం, విద్యార్థులపై ఫీజుల భారం పెంచడం, స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం వంటి ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 10న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్కు పిలుపునిచ్చామని తెలిపారు.ప్రజా స్వామ్య, లౌకిక, శాస్త్రీయ విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరారు.ప్రధాన డిమాండ్లు..ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి.అన్ని విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించా లి.ఉపాధ్యాయుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి.స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి.విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను ఉప సంహరించుకోవాలి ఆయన డిమాండ్ చేశారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

పోస్టల్ శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ మాళోతు వీరన్న

దమ్మపేట, నేటి శుభోదయ : మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామ ప్రజలకు పోస్ట్ శాఖ అందిస్తున్న వివిధ సేవలు, పొదుపు పథకాలపై అవగాహన కార్యక్రమం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొంచ సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ మాలోత్ వీరన్న ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత తపాలా శాఖ ప్రజలకు అనేక రకాల పొదుపు, బీమా, ఆర్థిక సేవలను అందిస్తోందని తెలిపారు. పోస్టాఫీస్ సేవింగ్స్ అకౌంట్, రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డీ), టైమ్ డిపాజిట్ (టీడీ), మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ (ఎంఐఎస్), సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్‌సీఎస్ఎస్), పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్), సుకన్య సమృద్ధి యోజన, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పీఎల్ఐ), గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (ఆర్‌పీఎల్ఐ) వంటి పథకాల ద్వారా ప్రజలు భద్రంగా పెట్టుబడులు పెట్టి మంచి ప్రయోజనాలు పొందవచ్చని వివరించారు. అదేవిధంగా ఆధార్ సేవలు, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సేవలు, నగదు లావాదేవీలు, మనీ ట్రాన్స్‌ఫర్, స్పీడ్ పోస్ట్, రిజిస్టర్డ్ పోస్ట్ వంటి సేవలను కూడా పోస్టాఫీస్ ద్వారా సులభంగా పొందవచ్చని అన్నారు. గ్రామీణ ప్రజలు పోస్టాఫీస్‌లో అందుబాటులో ఉన్న సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పారావు, మాజీ సర్పంచ్ చాప రాఘవయ్య, పంచాయతీ కార్యదర్శి మాలోత్ రాంబాబు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గిరిబాబు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ నేరెళ్ల శ్రీను పోస్టాఫీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు,

ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు వచ్చే నెల నుంచి మధ్యాహ్నం భోజనం

నేలకొండపల్లి, నేటి శుభోదయ : ఇంటర్మీడియట్ విద్యార్థులకు వచ్చే నెల నుంచి మధ్యాహ్నం భోజనం కార్యక్రమంను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.రవి బాబు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ను బుధవారం సందర్శించారు. తరగతి గదులకు వెళ్లి బోధన ను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య గురించి ఆధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...జిల్లాలో ఇంటర్లో ఈ ఏడాది నమోదు సంఖ్య పెరిగిందన్నారు. జిల్లాలోని 21 ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో ప్రస్తుతం ప్రధమ సంవత్సరంలో 2300 మంది.: ద్వితీయ సంవత్సరం లో 2850 –మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. విద్యార్థులకు ఉచిత పుస్తకాలను అందించినట్లు తెలిపారు. జిల్లాలో మదిర బమ్మం ప్రభుత్వ జూనియర్. కాలేజీలలో ప్రయోగత్మాకంగా మధ్యాహ్నం భోజనం కార్యక్రమం ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అందుకు సంబంధించిన టెండర్లు ను పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ కాలేజీలలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. పాఠశాలను తనీఖీ చేసిన డీఈఐఓ.. మండలం లోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలను జిల్లా ఇంటర్ విద్యాధికారి (మండల స్పెషల్ ఆఫీసర్) కె.రవిబాబు ఆకస్మికంగా తనీఖీ చేశారు. విద్యార్థులను వివిధ అంశాల పై అడిగి తెలుసుకున్నారు.

చిన్నారులు ఇంగ్లీషు పదాలను అనర్ఘళంగా పలకటంతో సంతృప్తి ని వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజనం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి సంపత్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాయకుడై నడిచాడు.. దేవుడై గుండెల్లో నిలిచాడు..

వికారాబాద్ , నేటి శుభోదయ : నాయకుడై ముందుకు నడిచి రాష్ట్ర ప్రగతిని గెలిచి దేవుడై జనం గుండెల్లో నిలిచిపోయిన మహోన్నత నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. వైయస్సార్ జయంతిని పురస్కరించుకొని పట్టణ కూడలిపై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకుడిగా రెండు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఘనత వైయస్సార్ కు దక్కుతుందన్నారు. టిడిపి పాలనలో రాష్ట్రం అధోగతిపాలై కరువు కాటకాలు రాజ్యమేలుతున్న తరుణంలో, తాగునీటికి, భోజనానికి కూడా ఇబ్బందులు పడుతున్న సమయంలో పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకొని, వారి స్థితిగతులను అవగాహన చేసుకుని ముందుకు నడిచారని, ఆ నమ్మకమే కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకు వచ్చిందని అన్నారు. అధికారం వచ్చాక మొదటి సంతకం ఉచిత విద్యుత్ పైన చేయడమే కాకుండా రైతుల రుణాలు తీర్చి, వ్యవసాయానికి అన్ని విధాల

అండగా నిలబడ్డారని అన్నారు. అదేవిధంగా అపర భగీరథుడుగా మారి జలయజ్ఞం కార్యక్రమాలు చేపట్టిన, విద్యార్థుల కోసం ఫీజు రియంబర్స్మెంట్ ఏర్పాటు చేసిన, తెలుగు రాష్ట్రాల ప్రజలకు సరైన వైద్యం అందాలనే లక్ష్యంతో ఆరోగ్యశ్రీ ఏర్పాటు చేసిన, నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేలా ఇందిరమ్మ ఇండ్లు అందించిన అది వైయస్సార్ ఘనత అని ప్రశంసించారు. వైయస్సార్ పాలనలో రాష్ట్రంలో ఉన్న

ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని, అందుకే ఆయన నేటికీ చిరస్మరణీయుడై ప్రజలకు గుండెల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించాలని అన్నారు. అలాంటి నాయకుడికి నివాళులు అర్పించడం తనకు లభించిన అదృష్టంగా భావిస్తున్నాను అని పేర్కొన్నారు. మున్సిపాలిటీ చైర్మన్ అగ్గునూరు బస్వం, వైస్ చైర్మన్ అందేమోహన్, మండల పార్టీ అధ్యక్షుడు నలమోని శ్రీధర్, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, బాలరాజు గౌడ్, పురుషోత్తం రెడ్డి, రాయికల్ శ్రీనివాస్, నియోజకవర్గంలోని మండల పార్టీల అధ్యక్షులు నాయకులు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

నవారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

- మహానేతకు ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

తెల్లాపూర్, నేటి శుభోదయ : ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, రైతు బాంధవుడు, ప్రజా సంక్షేమ సారథి దివంగత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, రైతు సంక్షేమ పథకాలు వంటి అనేక ప్రజాహిత కార్యక్రమాల ద్వారా కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేతగా డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.అనంతరం ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుండాలని, పేదలు, రైతులు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పని చేయాలని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవారి శ్రీనివాస్ రెడ్డి, నల్ల మధుప్రకాష్ రెడ్డి మాజీ వార్డు సభ్యుడు యాద్

లాల్, ఆక్రం నవారి సాయినాథ్ రెడ్డి, , ఖానాపూర్ సాయిచందర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మహానేతకు ఘనంగా నివాళులర్పించారు.

వ్యవసాయ మార్కెట్ పనులను తక్షణమే పూర్తి చేయాలి : సిపిఐ నేతల డిమాండ్

ఖమ్మం, నేటి శుభోదయ : వర్ష కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ మార్కెట్ పనులను పూర్తి చేయాలని, వెంటనే ప్రారంభించాలని, రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మొహమ్మద్ సలాం డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక త్రీ టౌన్ ఏరియా డాబాల బజార్ లో ఉడుత అశోక్ అధ్యక్షతన సిపిఐ ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సలాం మాట్లాడుతూ మున్నేరు పరివాహక ప్రాంత కరకట్ట పనులను తక్షణమే పూర్తి చేయాలని, మళ్ళీ మున్నేరు వరదకు ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను సలాం డిమాండ్ చేశారు. త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శశిధర్ మాట్లాడుతూ మున్నేరు కి అనుకోని ఉన్న ప్రాంతాలన్ని డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా వుందని, చుక్క నీళ్లు పడితే ఇళ్లలో వస్తాయి అని కార్పొరేషన్ అధికారులు డ్రైనేజీ వ్యవస్థ ను మెరుగు పరిచాలని , డ్రైనేజీ లో ఉన్న షిల్ట్ లను తీయాలని నూనె శశిధర్ డిమాండ్ చేశారు. సర్ ప్రక్రియ ను గడువుని పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు ఎన్ కుమార్, దొన్ వాన్ సురేష్ నాయక్, చిర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వై.యస్.రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

నిజామాబాద్ , నేటి శుభోదయ : బుధవారం నిజామాబాదు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి,నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ల ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్రానికి ఎనలేని సేవా చేసారాని,ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించిన మహానుభావులని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,డిసిసి కోశాధికారి భక్తవత్సలం,డిసిసి ఉపాధ్యక్షులు రత్నాకర్ గౌడ్,గాదరి గోపి,పాషా,రజిత యాదవ్,ముస్కు వెంకట రెడ్డి,అమృతాపూర్ గంగాధర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జానకంపెట్ గూడ్స్ షెడ్ ను జాతికి అంకితం చేయనున్న పార్లమెంటు సభ్యులు అర్వింద్ ధర్మపురి

నిజామాబాద్, నేటి శుభోదయ : నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి 2026 జూలై 9వ తేదీన తెలంగాణలోని జానకంపెట్ గూడ్స్ షెడ్ను దేశానికి అంకితం చేయనున్నారు.ఈ కార్యక్రమానికి శాసన మండలి సభ్యులు బి.మహేష్ కుమార్ గౌడ్,సి.అంజి రెడ్డి,ఎం.కొమరయ్య,శాసన సభ్యులు ఆర్.భూపతి రెడ్డి,ఇతర ప్రజా ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉంది.హైదరాబాద్ డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ డి.ఎస్.రామారావు,దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఎ.శ్రీధర్,హైదరాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ అనిరుధ్ పమర్తో పాటు ఇతర సీనియర్ రైల్వే అధికారులు కూడా హాజరు కానున్నారు.దక్షిణ మధ్య రైల్వే భారతీయ రైల్వే అభివృద్ధి పథంలో కీలక పాత్ర పోషిస్తూ,మౌలిక సదుపాయాల అభివృద్ధి,ప్రయాణికుల సేవలు వంటి విభిన్న రంగాల్లో విశేషంగా తోడ్పడుతోంది.ఈ క్రమంలో,సరుకు రవాణా విభాగాన్ని మరింత విస్తరించేందుకు పలు సరుకు రవాణా కార్యక్రమాలు చేపడుతోంది.ఈ ఒరవడిని కొనసాగిస్తూ నిజామాబాద్ ప్రాంతం సమీపంలో సరుకు రవాణా,వస్తువుల నిర్వహణ సౌకర్యాలను మరింత మెరుగుపరచడం,అలాగే స్థానిక వ్యాపారులకు ప్రయోజనం చేకూర్చడం లక్ష్యంగా,ఈ జోన్‌లోని హైదరాబాద్ డివిజన్ తెలంగాణలోని జానకంపెట్ రైల్వే స్టేషన్‌లో రూ.9 కోట్ల వ్యయంతో ఒక కొత్త గూడ్స్ షెడ్‌ను అభివృద్ధి చేసింది.జానకంపెట్ లో నూతనంగా ప్రారంభించబడిన గూడ్స్ షెడ్ ఈ ప్రాంతంలో సరుకు రవాణాకు గణనీయమైన ప్రోత్సాహాన్ని అందిస్తుంది.సరుకు రవాణా వినియోగదారులకు,వర్తకులకు,వ్యాపారులకు అపారమైన ప్రయోజనాన్ని చేకూరుస్తుంది.ఈ గూడ్స్ షెడ్‌లో మరిన్ని సరుకు రవాణా రైళ్ల నిర్వహణతో పాటు కొత్త వస్తువుల లోడింగ్‌కు కూడా విస్తృత అవకాశాలు ఉన్నాయి.

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుటలో ప్రజలు భాగస్వాములు కావాలి

-సర్పంచ్ ఎర్రం లింగం

నిజామాబాద్, నేటి శుభోదయ :

స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నందిపేటకు విచ్చేసిన ఆధునాతన యంత్ర పరికరాల ప్రారంభోత్సవ కార్యక్రమన్ని నందిపేట్ సర్పంచ్ ఎర్రం లింగం కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎర్రం లింగం మాట్లాడుతూ....గ్రామాన్ని పరిశుభ్రంగా,ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చందర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేందర్,వార్డు సభ్యులు అన్వేష్,కస్తూరి గంగాధర్,చింత శ్రీను,రవి,పాషా,నరేష్,నాయకులు సలీం,ఇమ్రాన్,వినీత్,తమ్మల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దామోదర్‌తో జోగిపేట చేనేత సంఘం పాలకవర్గం భేటీ

సంగారెడ్డి , నేటి శుభోదయ :

జోగిపేట చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గ సభ్యులు బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి నూతన పాలకవర్గ సభ్యులతో సమావేశమై పలు సూచనలు, సలహాలు అందించారు. చేనేత కార్మికులు, వారి కుటుంబాల అభ్యున్నతికి కృషి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. సంఘంలో అందరికీ న్యాయం జరిగే విధంగా పాలన సాగించాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉందని స్పష్టం చేశారు. కార్మికులందరితో త్వరలోనే సమావేశమై వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకోవాలని, అందరి సలహాలు తీసుకున్న అనంతరం ముందడుగు వేయాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘం నూతన అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కాకునూరులో SIR ఫారం మేళా.. నమోదు ప్రక్రియపై అవగాహన

కేశంపేట, నేటి శుభోదయ : కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో ఎస్ఐఆర్ ఫారం మేళా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి పాల్గొని గ్రామస్తులకు ఎస్ఐఆర్ యాప్ ద్వారా నమోదు ప్రక్రియ, ఫారాలను ఎలా పూరించాలి, అవసరమైన పత్రాలు ఏమిటి అనే అంశాలపై అవగాహన కల్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామంలోని 133, 134 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉదయం 7 గంటల నుంచి ఐదు రోజుల పాటు ప్రత్యేకంగా ఎస్ఐఆర్ ఫారం మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రామంలోని ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని, ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో సూచించారు. ఈ ప్రక్రియను బీఎల్‌వోలు పర్యవేక్షిస్తూ ఇంటింటికీ వెళ్లి అవసర మైన వివరాలను సేకరించి నమోదు పూర్తి చేస్తారని తెలిపారు. ప్రజలు అధికారులకు పూర్తి సహకారం అందించి తమ వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ జంగారెడ్డి, సర్పంచ్ బుడ్డోళ్ళ రాజు, గ్రామ కార్యదర్శి రమాదేవి, బీఎల్‌వోలు, కారోబార్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడే సంగారెడ్డిలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టుల మహాసభ!

సంగారెడ్డి, నేటి శుభోదయ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా మహా సభను గురువారంభారీ ఎత్తున నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఉపాధ్య క్షుడు ఎం ఏ కే పైసల్, జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి , జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్తెలిపారు. ఈ మహాసభకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో పాటు ఎంపీలు రఘునందన్ రావు సురేష్ షెట్కార్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ టి జి ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో పాటు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఈ సమావేశానికి హాజరవుతున్నట్లు వివరించారు.రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ కూడా పాల్గొంటున్నారని చెప్పారు.ప్రతి జర్నలిస్టు సంక్షేమమే లక్ష్యంగా ఈ మహాసభను జరు పుతున్నట్లు వారు తెలిపారు. సంగారెడ్డి జిల్లాకు గొప్ప చరిత్ర ఉందని, సంగారెడ్డి జర్నలిస్టులు పోరాట యోధులని అన్నారు. గతంలో జర్నలిస్టులను ఇబ్బంది పెట్టిన వారిపై నిరంతరం పోరాటం చేశామని చెప్పారు.అదే సమయంలో ప్రతి జర్నలిస్టు సంక్షేమానికి తమ సంఘం పాటుపడిందని వెల్లడించారు.జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం లక్ష్యంగా ఈ సభను నిర్వహిస్తున్నామని అన్నారు. చాలామంది అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇంకా రాలేదని, హెల్త్ కార్డు సమస్య ఇంకా పెండింగ్ లోనే ఉందని చెప్పారు. ఉద్యోగ భద్రత కూడా లేకుండా పోయిందని అన్నారు. వీటన్నిటిపై తమ సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల పక్షాన అలుపెరుగకుండా పోరాడుతున్నామని వివరించారు. గతంలో తమ యూనియన్ పోరాట ఫలితంగానే గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు వచ్చాయని, బస్సు పాసులు అందాయని, ఇంటి స్థలాలు కూడా చాలామందికి ఇప్పటికే వచ్చాయని పేర్కొన్నారు.మిగిలిన వాళ్లకు కూడా సంక్షేమ ఫలాలు అందాలంటే యూనియన్ ను మరింత బలోపేతం చేయాల్సి ఉన్నదని చెప్పారు. ఐక్య పోరాటాలు మాత్రమే శరణ్యం అని అన్నారు.అనారో గ్యంతో బాధపడుతున్న ఇద్దరు పాత్రికేయులకు పదివేల చొప్పున ఆర్థిక సాయం అందజేశామని ప్రకటించారు. జిల్లాలోని పాత్రికే యుల సమస్యల పరిష్కారమే తమ యూనియన్ లక్ష్యం అని వెల్లడిం చారు. అంతేకాకుండా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న మధ్య తరహా పత్రికలు, ఉర్దూ పత్రికలు,కేబుల్ టీవీ, ఫోటోగ్రాఫర్లు ,వీడియో గ్రాఫర్లు దశాబ్దాలుగా ఈ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్నా రని అన్నారు. వారందరికీ ఈ మహాసభ ద్వారా భరోసా కల్పించను న్నట్లు చెప్పారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థలం, హెల్త్ కార్డు, అక్రిడేషన్ కార్డులను సాధించడం జరుగుతుందన్నారు. మహాసభ నిర్వహణకు ఆహ్వాన కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీ, ఫుడ్ కమిటీ, వేదిక అలంకరణ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. గురువారం ఉదయం 11 గంటలకు ఖచ్చితంగా సమావేశం ప్రారంభం అవు తుందని అన్నారు.అన్ని మండలాల నుంచి నియోజకవర్గ కేంద్రాల నుంచి పెద్ద ఎత్తున పాత్రికేయులు తరలి కావాలని కోరారు. ఈ మేరకు ఆయా ప్రాంతాలలో సమన్వయం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అన్ని విభాగాల జర్నలిస్టుల ఐక్యతకు పాటుపడుతూ, వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని వివరించారు.

గడ్కోలులో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

నిజామాబాద్ , నేటి శుభోదయ :

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం ఈరోజు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (SSR) కార్యక్రమంలో భాగంగా గడ్కోలు గ్రామంలో బిజెపి ఇందూరు జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వర్ స్థానిక BLO-2 లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఓటర్ల నమోదు ప్రక్రియను పరిశీలించి, వారికి పలు సూచనలు, సలహాలు అందించారు. గ్రామంలో అర్హులైన కొత్త ఓటర్లను గుర్తించి, వారి పేర్లను ఓటరు జాబితాలో చేర్పించారు.ఈ సందర్భంగా నక్క రాజేశ్వర్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకుని, తమ కుటుంబ సభ్యులతో పాటు గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరు జాబితాలో చేర్పించేలా ఉత్సాహంగా భాగస్వాములు కావాలని దిశానిర్దేశం చేశారు. గ్రామంలో ఒక్కరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో BLO-2 లు, పార్టీ నాయకులు గంభీరావుపేట రాజేశ్వర్, చింతకుంట గోపి, ఓడెం భాస్కర్ మరియు స్థానిక కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మణికొండ అల్కాపూర్ టౌన్‌షిప్‌లో ఘనంగా శ్రీరామ దేవాలయ మూడవ వార్షికోత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ఎమ్మెల్యే

రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :

:మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లో కొలువై ఉన్న శ్రీరామ దేవాలయం మూడవ వార్షికో త్సవ (బ్రహ్మోత్సవాలు) వేడుకలు బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో,అం గరంగ వైభవంగా జరిగాయి.ఈ పవి త్రమైన భక్తి కార్యక్రమంలో రాజేంద్రన గర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని,ఆలయ అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మరియు అర్చకులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు తీర్థప్రసాదాలు అందించి,శాలువాతో సత్కరించి ఆశీర్వచనాలు అందజే శారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..దేవాలయాలు మన సనాతన ధర్మానికి, ప్రశాంతతకు నిల యాలని అన్నారు. శ్రీరామచంద్రుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ని యోజకవర్గ ప్రజలందరూ సుఖసంతో షాల తో, ఆ యురారోగ్యాల తో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.అలాగే,ఆలయ మూడవ వార్షికోత్సవాన్ని ఇంత ఘనంగా,ఆధ్యా త్మిక వాతావరణంలో నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను,కాలనీ వాసులను ఆయన ప్రత్యేకంగా అభినం దించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ఆలయ ధర్మ కర్తలు,కమిటీ సభ్యులు,భక్తులు,అల్కా పూర్ టౌన్‌షిప్ కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

పేరు లేని వైన్స్..
అధికారుల మౌనం ఎందుకు?

హనుమకొండ, నేటి శుభోదయ : హనుమకొండజిల్లా ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలో నిర్వహిస్తున్న ఓ మద్యం దుకాణం అధికారికంగా టెండర్ ద్వారా లైసెన్స్ పొందినప్పటికీ,షాపు వద్ద లైసెన్స్ నంబర్,వైన్స్ పేరు వంటి తప్ప నిసరి వివరాలను ప్రదర్శించకుండా మద్యం విక్రయాలు కొనసాగి స్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.అంతేకాకుండా,ఈ వైన్స్ ఆధ్వర్యంలో సుమారు 27 బెల్ట్ షాపులు మద్యం విక్రయాలు నిర్వ హిస్తున్నాయి. ఒక్కొక్క బెల్ట్ షాప్ కి పదివేల చొప్పున 27 షాపులకు గాను 2,70,000 రూపాయలు అడ్వాన్స్ తీసుకొని, సమయపాలన లేకుండా రాత్రింపగళ్ళు గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారు. పలువురు ఆకతాయిలు ఆగడాలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయని, మండలంలోని పలు గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. సాధారణంగా ఇతర ప్రాంతాల నుంచి బెల్ట్ షాపులకు మద్యం తరలిస్తే అధికారులు స్వాధీనం చేసుకుని చర్యలు తీసుకుంటారు.అయితే పేరు,వివరాలు లేకుండా నడుస్తున్న ఈ వైన్స్‌పై మాత్రం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని అంటున్నారు.ప్రజలకు షాపు లైసెన్స్ వివరాలు,యాజమాన్య

సమాచారం స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ,వా టిని గోప్యంగా ఉంచడం సరైన పద్ధతి కాదని మద్యం కొనుగోలు దారులు అభిప్రాయపడుతున్నారు.ఈ వ్యవహారంపై సంబంధిత ఎక్సైజ్ అధికారులు వెంటనే విచారణ చేపట్టి,నిబంధనలు,ఉల్లం ఘించినట్లయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఎస్ఐఆర్ వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించిన
- మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

కూకట్పల్లి, నేటి శుభోదయ :
ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో భాగంగా బాలానగర్ డివిజన్ పరిధిలోని దిల్‌కుషనగర్‌లో బూత్ నంబర్లు 99, 100, 101ల్లో నిర్వహిస్తున్న ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియను మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి బుధవారం పరి శీలించారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఓ లు), బీఆర్ఎస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఏ లు)తో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి వెరిఫికేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఓటర్లకు అవసరమైన సూచనలు చేస్తూ, తమ ఓటరు వివరాలను సక్రమంగా ధృవీకరించుకోవాలని అవగాహన కల్పించారు.వెరిఫికే షన్ ప్రక్రియ పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అను గుణంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి కీలకమని ఆవుల రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్

ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా, పార్టీ నాయకులు అబ్దుల్ ముజీబ్, మొహమ్మద్ తౌఫిఖ్, బిఎల్ఒలు, బిఎల్ఏ లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వైఎస్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం
-జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి

శామీర్ పేట, నేటి శుభోదయ :
ప్రజల సంక్షేమాన్ని పాలనకు కేంద్రబిందువుగా చేసుకున్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని కీసర సర్కిల్, శామీర్‌పేట్ డివిజన్ దేవరయాంజాల్ గ్రామంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుక లను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భీమిడి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్ రాజశేఖర రెడ్డి అనేక ప్రజాహిత కార్యక్ర మాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు సామాన్య ప్రజల సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిచ్చిన అరుదైన నాయ కుడిగా ఆయన చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు.వైఎస్ ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తున్నాయని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని భీమిడి జైపాల్ రెడ్డి

అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్, శ్రీ సీతారామస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పేండం లక్ష్మీ నారాయణ, మాజీ ధర్మకర్తలు ఎల్లెంకి భారతి, పలందాసు మురళి గౌడ్, గుడిసేని హరికృష్ణ, తూంకుంట జగదీష్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పిన్నింటి ధర్మారెడ్డి, కందాళ రాము, మిర్యాలకర్ సాయికుమార్, కృష్ణతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

వివి పాలెం లో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

ఖమ్మం, నేటి శుభోదయ : ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం, వి.వి పాలెం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత గ్రామంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఈ జయంతి వేడుకల్లో వి.వి పాలెం గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కిలారు అనిల్ కుమార్, నాయకులు అనుంగుల సైదాబాబు, కిలారు వెంకటరమణ, ఉయ్యాల వేంకట నరసయ్య, బలగని రామారావు, రామలింగయ్య , పంకు కిషోర్, యరగర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భక్త జ్ఞాన సేవ సమితి చేయూత

కేశంపేట, నేటి శుభోదయ : కేశంపేట మండలం చింతకుంటపల్లి గ్రామంలో చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించే లక్ష్యంతో భక్త జ్ఞాన సేవ సమితి సహకారంతో గ్రామ సర్పంచ్ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అంగన్వాడీకి చెందిన 10 మంది చిన్నారులకు స్కూల్ బ్యాగులు, పలకలు అందజేయగా, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రైమ్స్, టేబుల్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ,,విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందించడం ద్వారా వారిలో చదువుపై ఆసక్తి పెంపొందుతుందని, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభి వృద్ధికి స్వచ్ఛంద సంస్థలు చేయూతనివ్వడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, ఎంపీడీవో రవిచంద్రకుమార్, భక్త జ్ఞాన సేవ సమితి చైర్మన్ కృష్ణ, గ్రామ ఉపసర్పంచ్ సంధ్య, ఉపాధ్యాయులు సుచరిత, షాహీన్, గ్రామ కార్యదర్శి మురళి, వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్, కళమ్మ, శంకర్, రాధ, అంగన్వాడీ సిబ్బంది మాధవి, మౌనిక, యువకులు గంగారాం, మల్లేష్ యాదవ్, తులసిరామ్, శ్రీకాంత్, రాజేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి జలాలు సముద్రం పాలు కాకుండా పంట పొలాలకు మళ్లించాలి
: ఎం పి వద్దిరాజు రవిచంద్ర

హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ : గోదావరి జలాలు వృధాగా సముద్రం పాలు కాకుండా సద్వినియోగంలోకి తేవాల్సిన గురుతర బాధ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్మరించడం బాధాకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలలో విస్తారంగా కురిసిన వర్షాల వల్ల గోదావరి నదిలోకి వరద పోటెత్తి మేడిగడ్డ వద్ద ప్రస్తుతం 90 క్యూసెక్కులు ప్రవాహం కొనసాగుతున్నదని తెలిపారు.ఈ నీళ్లు కిందకు వృధాగా వెళ్లి బంగాళాఖాతం పాలవ్వకుండా కన్నేపల్లి పంపుల ద్వారా అన్నారం,సుందిళ్ల,రంగనాయక సాగర్,కొండపోచమ్మ రిజర్వాయర్లను నింపేయకపోవడం విచారకరమన్నారు.ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బుధవారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, బీఆర్ఎస్ పట్ల రేవంత్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిప డ్డారు.నీళ్లను కిందకు వదిలేసి గురుదక్షణ చెల్లించడానికే రేవంత్ రెడ్డి పూను కున్నారే తప్ప రైతులు,రాష్ట్ర ప్రయోజనాలపై ఏ మాత్రం పట్టింపులేదని ఎంపీ రవిచంద్ర విమర్శించారు.ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది కరువు దాపురిస్తుందని తెలిసి కూడా గోదావరి జలాలను ఎత్తిపోసి సద్వినియోగం చేసుకోకుండా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందన్నారు.కేసీఆర్ హయాంలో కాళేశ్వరం బహుళ దశ సాగునీటి పథకంతో రాష్ట్రంలోని సగభాగం సస్యశ్యామలంగా మారిందని, కాంగ్రెస్ పాలనలో భూములు బీడు వారుతున్నాయని ఎంపీ చెప్పారు.వానలు లేవు,నీళ్లు లేవు అని రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు అబద్ధాలు చెబుతున్నారని, కన్నేపల్లి నుంచి నీళ్లు ఎత్తిపోస్తే రైతులు పంటలు వేస్తరని,యూరియా అందజేయాల్సి వస్తదని,పంటలు పండితే కొనుగోలు చేయాల్సి ఉంటుందని,బోనస్ చెల్లించాల్సి వస్తుందనే దురాలోచనలో ముఖ్యమంత్రి ఉన్నారని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.రాజకీయాలను పక్కనపెట్టి గోదావరి జలాలను సద్వినియోగంలోకి తేవడం ద్వారా రాష్ట్రం కరువు బారినపడకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంపీ వద్దిరాజు ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు.

సర్'పై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి : శనిగరం శ్రీనివాస్

వరంగల్, నేటి శుభోదయ :
రాష్ట్రంలో 'సర్' ప్రక్రియ కొనసాగుతున్నది. ఈ ప్రక్రియలో బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్వో)తో పాటు బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) పాత్ర కూడా కీలకమని బిఆర్ఎస్ పార్టీ ఎస్సి సెల్ పరకాల పట్టణ అధ్యక్షులు శనిగరం శ్రీనివాస్ అన్నారు. హనుమకొండ జిల్లా పురపాలక సంఘం పరకాల పట్టణంలో 18వ వార్డ్ కౌన్సిలర్ రేగురి కరుణ విజయ పాల్ రెడ్డి ఆదేశాల మేరకు 46వ బూత్ ఇంచార్జి శనిగరం శ్రీనివాస్, మరియు బిఎల్ఓ గొవింద మల్లికాంబతో కలసి బుధవారం అంబేద్కర్ సెంటర్ నందు రాజిపేట కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటరికి ఎనుమిరేషన్ ఫారం దరఖాస్తులు నింపి హోటల్ రకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ...సర్ కార్యక్రమంలో ఓట రు జాబితా సవరణలు, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులు తదితర అం శాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. త్వరలో డిజిటల్ పద్ధతిలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉన్నందున్న కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దుప్పటి రాజేష్ మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గం

:సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు

రాజేంద్రనగర్, నేటి శుభోదయ : రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న పక్షపాత ధోరణి సిగ్గుచేటని సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు హెచ్చరించారు.బుధవారం శంషాబాద్ లోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..రైల్వే టెర్మినల్,బస్టాండ్,రోడ్ల కోసం పంటలు పండించే పొలాలను అధికారులు అన్యాయంగా లాక్కోవడం ఏంటని ప్రశ్నించారు.ప్రభుత్వం బహదూర్గూడ రైతుల వద్ద నుండి భూములను నిబంధనలకు విరుద్ధంగా లోపాయికారి ఒప్పందంతో తీసుకుంటుందని ఆరోపించారు.50 సంవత్సరాల క్రితం సుమారు 650 ఎకరాల భూమిని ప్రభుత్వం ఆనాడు పేదలకు ఇచ్చిందని గుర్తు చేశారు.50 ఏళ్ల నుండి పంటలు పండిస్తున్న రైతులకు కొందరికి పట్టాలు ఉన్నాయని కొందరికి లేవని తెలిపారు.అధికారులు పట్టాలు ఉన్నవారికి మాత్రమే ప్రభుత్వ సహకారం ఉంటుందని చెప్పడం బాధాకరమని అన్నారు.అధికారులు పక్షపాత ధోరణితో కాకుండా రైతులందరికీ సమన్యాయం తో పాటు న్యాయపరమైన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్.యాదిగిరి,మండల కార్యదర్శి నర్రగిరి,తదితరులు పాల్గొన్నారు.

కొంగర లో మరో విగ్రహం లభ్యం





నేలకొండపల్లి, నేటి శుభోదయ : ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని కొంగర గ్రామంలో బుధవారం మరో విగ్రహం లభ్యమైంది. రఘునాధ్ భట్టర్ అనే రైతు పొలంలో మట్టి చదును చేస్తుండుగా... మంగళవారం 200 ఏళ్ల నాటి విగ్రహం బయటపడిన విషయం తెలిసిందే... అదే ప్రాంతంలో బుధవారం వ్యవసాయం పనులు చేస్తుండుగా శివుడు విగ్రహం బయటపడింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పురాతన కాలం నాటి విగ్రహం లభించిన చోట ఒక పెద్ద గ్రామంలో ఉండేదని ఇంకా ఇక్కడ మరో 5 విగ్రహాలు ఉండే అవకాశం ఉందని పలువురు వేదపండితులు, అర్చకులు పేర్కొంటున్నారు. ఆ ప్రాంతం అంతా దేవాలయాలు, పెద్ద గ్రామం ఉంటుందని.. గ్రామస్తులు. చర్చించుకుంటున్నారు. అయితే ఈ ప్రాంతం ను పురావస్తు శాఖ. దేవాదాయ శాఖ అధికారులు సందర్శించి పురాతన కాలం నాటి విగ్రహాలు, సంపద లభించే అవకాశాలు ఉన్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఒకే చోట రెండు పురాతన విగ్రహాలు లభ్యం కావటంతో స్థానికులు పెద్ద సంఖ్యలో చేరుకుని పూజలు చేస్తున్నారు.

హెలెన్ కెల్లర్స్ దివ్యాంగుల పాఠశాలకు ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ నుంచి ఉచిత స్కూల్ బస్సు బహుకరణ

నేరేడ్ మెట్, నేటి శుభోదయ :
ఎల్ఐసీ ఆఫ్ ఇండియా గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ (సీఎస్ఆర్) ఆధ్వర్యంలో హెలెన్ కెల్లర్స్ దివ్యాంగుల పాఠశాలకు ఉచిత స్కూల్ బస్సును బహుకరించారు. బధిరులు మరియు మానసిక వైకల్యం కలిగిన విద్యార్థులకు సురక్షిత మైన రవాణా సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఈ బస్సును అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎల్ఐసీ ఆఫ్ ఇండియా సౌత్ సెంట్రల్ జోనల్ మేనేజర్ శ్రీ సరవణ రమేష్ పాఠశాల యాజమాన్యానికి బస్సు తాళాలను అందజేశారు. అనంతరం పాఠశాలను సందర్శించి, కేజీ నుంచి డిగ్రీ వరకు దివ్యాంగ విద్యార్థులకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్య, శిక్షణ, పునరావాస సేవలు అందిస్తున్న సంస్థ సేవలను అభినందించారు.ఈ సందర్భంగా హెలెన్ కెల్లర్స్ దివ్యాంగుల పాఠశాల చైర్మన్ శ్రీ పఠాన్ ఉమర్ ఖాన్ మాట్లాడుతూ, ఈ ఉచిత బస్సు వల్ల డే స్కాలర్ విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, వారి విద్యాభ్యాసం మరింత సులభతరం అవుతుందని తెలిపారు. ఈ సహాయాన్ని అందించిన ఎల్ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ సరవణ రమేష్ మాట్లాడుతూ, "దివ్యాంగులకు సానుభూతి మాత్రమే కాదు, వారి జీవితాలను మార్చగల అవకాశాలు, చేయూత అందించడం మా సంస్థ లక్ష్యం. సమాజంలో వారి సాధికారత కోసం ఎల్ఐసీ ఆఫ్ ఇండియా భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజర్ శ్రీ ప్రభాత్ కుమార్ సాహూ, మార్కెటింగ్ మేనేజర్ శ్రీ ఎం. ప్రసాద్ రావు, రీజనల్ మేనేజర్ శ్రీ డి.జె. శ్రీనివాస్ (సీసీ జోన్, హైదరాబాద్), పాఠశాల డైరెక్టర్ శ్రీ ఆరుముగం, ప్రిన్సిపాల్ శ్రీ శశిధర్ రెడ్డి, శ్రీ కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మద్యం బాబులపై పోలీసుల ఉక్కుపాదం

- 226 మంది పట్టివేత, 9 మందికి జైలు శిక్ష

ఖమ్మం, నేటి శుభోదయ :
రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణ భద్రతను కాపాడడం లక్ష్యంగా వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ డివిజన్ పోలీసులు జూలై మొదటి వారంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ నగరంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 226 మంది పట్టివేత:
వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 226 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 82 మందిని కూడా పోలీసులు గుర్తించి కేసులు నమోదు చేశారు. రోడ్డు భద్రతకు భంగం కలిగించే చర్యలను ఏమాత్రం సహించబోమని అధికారులు స్పష్టం చేశారు.

కౌన్సిలింగ్ అనంతరం న్యాయస్థానంలో హాజరు:
డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిని వారి కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు పిలిపించి రోడ్డు భద్రత, మద్యం మత్తులో డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అనంతరం వారిని గౌరవ రెండవ తరగతి న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా, 217 మందికి జరిమానా విధించారు. అదేవిధంగా నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించిన 9 మందికి జైలు శిక్ష విధించినట్లు అధికారులు తెలిపారు.

పోలీస్ స్టేషన్లలో ఉన్న వాహనాలు స్వాధీనం చేసుకోవాలి:

ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ, గతంలో వివిధ కారణాలతో పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్లలో ఉంచిన మోటార్ వాహనాలను సంబంధిత యజమానులు తమ అసలు వాహన పత్రాలతో సంబంధిత అధికారులను సంప్రదించి తిరిగి తీసుకెళ్లాలని సూచించారు. అవసరమైన పత్రాలు సమర్పిస్తే వాహనాల విడుదల ప్రక్రియ సులభంగా పూర్తవుతుందని తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:
నగరంలో నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం, వాహనాల సైలెన్సర్లను నిబంధనలకు విరుద్ధంగా మార్చి అధిక శబ్దం వచ్చేలా ఉపయోగించడం వంటి చర్యలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు కోడూరు సుజాత, పిట్టల వెంకన్న, కూజా ప్రవీణ్ కుమార్‌తో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొని తనిఖీలను విజయవంతంగా నిర్వహించారు. రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఉప్పల్ కురుమనగర్ లో పనిమనిషి తో అక్రమ సంబంధం పెట్టుకున్న భర్తను పట్టుకుని చితకబాదిన భార్య

ఉప్పల్, నేటి శుభోదయ :
హైదరాబాద్ ఉప్పల్ పీఎస్ పరిధి కురుమనగర్ లో పనిమనిషి తో అక్రమ సంబంధం పెట్టుకున్న భర్త ను భార్య రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని చితకబాదిన సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది...

వివరాల్లోకి వెళితే...

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి కి చెందిన కుమారి (38) కి 2004 సంవత్సరం లో శివ (50) తో పెద్దలను ఒప్పించి ప్రేమ వివాహం చేసుకున్నారు...వీరికి ఇంటర్ చదివే అమ్మాయి , ఒక బాబు ఉండగా, సెంట్రింగ్ కాంట్రాక్టర్ గా పని చేస్తూ 2021 సంవత్సరం వరకు తమను బాగానే చూసుకున్నాడనీ, పనిమనిషి గా చేరిన లక్షి అనే మహిళ తో అక్రమ సంబంధం నడుపుతూ తమను పట్టించుకోవడం లేదని కుమారి ఆవేదన వ్యక్తం చేసింది...కురుమ నగర్ లోని ఓ ఇంట్లో రహస్యంగా ఉన్నారన్న సమాచారంతో మానవ హక్కుల సంఘాల నాయకులు, బంధువుల సహాయంతో ఇద్దరినీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న భార్య కుమారి పోలీసులకు పట్టుకుని అప్పగించింది...కాగా తనకు తమ పిల్లలకు న్యాయం చేయాలని ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో కుమారి ఫిర్యాదు చేసింది...

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం, నేటి శుభోదయ : ఈ నెల 10వ తేదీన ఖమ్మం జిల్లాలో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు.బుధవారం రాత్రి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి జిల్లా అధికారులతో డిప్యూటీ సీఎం సమగ్రంగా సమీక్షించారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ రైతు భరోసా పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం రికార్డు సమయంలో రూ. 9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి సభ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో రైతులు హాజరయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ప్రతి గ్రామం నుంచి ఎంతమంది రైతులు హాజరవుతారు, వారిని ఏ మార్గంలో ప్రయాణించాలి అనే అంశాలను ముందుగానే ఖరారు చేసి అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామం నుంచి రైతులు తరలివచ్చేందుకు ఆర్టీసీ బస్సులు తప్పని సరిగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. మండలాల వారీగా వాహనాల పార్కింగ్ ప్రదేశాలను నిర్ణయించి, సభా ప్రాంగణానికి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను రూపొందించాలని తెలిపారు. సభా ప్రాంగణం లోని ప్రతి గ్యాలరీ వద్ద అధికారులు, సిబ్బందిని నియమించి నిరంతరంగా త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సభా ప్రాంగణం, రాకపోకల మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, ప్రవేశ, నిష్క్రమణ ఏర్పాట్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని సూచించారు.త్రాగునీటి కేంద్రాలను ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారో అధికారులు మ్యాప్ ద్వారా వివరించారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే నేపథ్యంలో పారిశుద్ధ్య ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని, తగినన్ని మొబైల్ టాయిలెట్లను నీటి సౌకర్యంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సభా ప్రాంగణంలో అత్యవసర వైద్య సేవల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, జిల్లా అధికారులు, పోలీసు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ అభిమానుల ఆధ్వర్యంలో వైయస్సార్ 77వ జయంతి వేడుకలు

ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :
ఇబ్రహీంపట్నం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి గారి 77వ జయంతి వేడుకల సందర్భంగా వైయస్సార్ అభిమానుల ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం కట్టపైన ఉన్న వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన వైయస్సార్ అభిమానులు వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ పోకల్ కార్ హరినారాయణజి దూసరి బా లశివుడుగౌడ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ యువసేన నాయకుడు దూసరి వేణు ప్రసాద్ గౌడ్ ఈసందర్భంగా వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ మాట్లాడుతూ స్వర్గీయ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో పేదప్రజల కోసం ఎన్నోసంక్షేమ పథకాలు ప్రవే శపెట్టి భారత దేశంలోనే గొప్ప ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న గొప్ప నాయకుడు వైయస్ రాజ శేఖర రెడ్డి అని అన్నారు ముఖ్యంగా వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్నపేదప్రజల కోసం ప్రైవే ట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకోవడానికి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టాడు అలాగే పై చదువులు చదువుకోలేని స్థితిలో ఉన్నపేద విద్యార్థుల కోసం ఫీజు రియంబర్స్మెంట్ పథకం ప్రవేశ పెట్టాడు అత్యవసర వైద్య సేవల కోసం108 104 రైతుల కోసం ఉచితవిద్యుత్ పథకం రైతుల బకాయి రుణాలు మాఫీ లాంటి ఇంకాఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతిపేద కుటుంబానికి అమలు అయ్యేలా పాలన కొనసాగించి ఇప్పటికీ పేదప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచినగొప్ప ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి అని అన్నారు వైయస్సార్ పేద ప్రజలకు ప్రవేశపెట్టిన పథ కాలు సేవలు రాష్ట్ర ప్రజలు మరువలేనివి అన్నారు ప్రతి వైయస్సార్ అభిమాని వైయస్సార్ఆశ య సాధన కోసం పనిచేయాలి అని అన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు డు కొర్ర మోతీరాంనాయక్ లోయపల్లి మాజీ సర్పంచ్ మిద్దె శ్రీనివాస్ గౌడ్ సత్యం తండా సర్పంచ్ నేనావత్ బాలునాయక్ మురళి మహమ్మద్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

బృందావన్ కాలనీలో సార్ ప్రక్రియను పరిశీలించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి.

రాజేంద్రనగర్, నేటి శుభోదయ :
రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బృందావన్ కాలనీలో కొనసాగుతున్న భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్(సార్) కార్యక్రమాన్ని బుదవారం తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి సార్ ప్రక్రియ పురోగతిని తెలుసుకున్నారు. ఎన్యుమరేషన్ ఫారంను సరైన విధంగా ఎలా నింపాలి, ఓటర్ల వివరాలను ఎలా నమోదు చేయాలి,అలాగే 2002 నాటి ఓటరు జాబితాను ఆధారంగా తీసుకుని వివరాలను సేకరించే విధానం గురించి కార్యకర్తలు, సంబంధిత సిబ్బందికి సమగ్రంగా అవగాహన కల్పించారు. అలాగే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా,ప్రతి అర్హుడి వివరాలు ఖచ్చితంగా నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సార్ కార్యక్రమం ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైనదని, ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన వివరాలను సమర్పించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్, రావుల భాస్కర్, శివరాజ్, బబ్లూ, శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

' వైఎస్ఆర్ సేవలు మరువలేనివి '

ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ : స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరుపురాని నేతగా ప్రజల్లో నిలిచిపోయారని పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ తట్టిఅన్నారం తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో చిన్నస్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయికి ఎగిదారని, పేదల కష్టాలను తెలుసుకొని వారి అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకువచ్చారని వివరించారు. వైఎస్ఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంట్లో దర్శనమిస్తాయని, వారి ఆశయాలను అన్ని రాజకీయ పార్టీల నేతలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. సంక్షేమంలో వైఎస్ఆర్ కు ఎవరు సాటి లేరని గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన పథకాలు ప్రజలకు ఎంతగానో మేలు చేశాయని అన్నారు

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

- **అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు**
- **చెక్కులు పంపిణీ చేసిన మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

కేశంపేట, నేటి శుభోదయ : కేశంపేట మండలంలోని పోమాల్‌పల్లి గ్రామానికి చెందిన శ్రీమతి పబ్బె పెంటమ్మ మృతి పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్, మాజీ జెడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. విషాద వార్త తెలుసుకున్న వెంటనే వారు మృతురాలి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అంత్యక్రియల నిర్వహణకు సహాయంగా అనుమగల్ల రమేష్ రూ.5,000, మాజీ జెడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి రూ.5,000, రవి కుమార్ పంతులు రూ.3,000 అందజేసి మొత్తం రూ.13,000 ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబానికి అందించారు. ఈ క్లిష్ట సమయంలో ఈ సహాయం కుటుంబానికి కొంతైనా ఊరటనిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.నాయకులు మాట్లాడుతూ,,ప్రజల సుఖదుఃఖాల్లో అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ సంస్కృతి అని, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి అవసరమైన సహాయం చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు చంద్రారెడ్డి, ముత్యాల్ రెడ్డి, శ్రీనివాసులు, పర్వతాలు, రఘుపతి రెడ్డి, ఎల్లయ్య, తిరుమలయ్య, రమేష్, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని మృతురాలికి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మాధవరెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ జయంతి వేడుకలు

ఏన్కూర్, నేటి శుభోదయ :
ఏన్కూరు మండల పరిధిలోని అరి కాయలపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ అభిమాని యరమల మాధవరెడ్డి ఆధ్వర్యం లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ సందర్భం గా మాధవరెడ్డి మాట్లాడుతూ... పేద ప్రజలే సంక్షేమం కోసమే అహర్నిశలు కృషి చేశారని, ఆనాడు మహానేత సంక్షేమ ఫలాలు పేదలకు ఎంతో ఉపయోగపడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గజేంద్ర సైదులు, బొట్టు శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ రుద్రాక్ష నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి లో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

తలకొండపల్లి, నేటి శుభోదయ : తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డా. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తూ.. తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వైయస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహానీయతకు చిరునామా...మానవత్వానికి ప్రతిరూపం... ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిన మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి పేదవాడి ఇంట్లో ఆరో గ్యానికి భరోసా ఇచ్చిన "ఆరోగ్యశ్రీ"...ప్రాణాపాయంలో ఉన్నవారికి ఆశాకిరణ మైన "108 అంబులెన్స్"ఆకలితో అలమటించే కుటుంబాలకు అండగా నిలిచిన "రూ.2 బియ్యం".ఇవన్నీ ఒక నాయకుడి పాలన కాదు,ఒక తండ్రి ప్రేమకు నిదర్శనం.పాలకుడిగా పదవి చేపట్టలేదు...ప్రజల కష్టాలను తన బాధగా మోసిన ప్రజానాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారు.కన్నీటి కళ్లలో ఆశను నింపిన నాయకుడు...నిరుపేద హృదయాల్లో దేవుడిలా నిలిచిన మహోన్నత వ్యక్తిత్వం.అధి కారంలో ఉన్నంతకాలం ప్రజల కోసం జీవించారు..అధికారాన్ని విడిచినా ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారు.ఆరోగ్యశ్రీతో ఆరోగ్యాన్ని 108తో ప్రాణాలను రైతుకు ఉచిత విద్యుత్‌తో వ్యవసాయాన్ని... ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో విద్యార్థుల భవిష్యత్తును.గృహ పథకాలతో పేదల కలలను సాకారం చేసిన మహానేత.ప్రజల కన్నీటిని తుడిచిన చేయి.పేదల గుండెల్లో దేవుడిగా నిలిచిన పేరు...డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి అనంతరం రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్య క్షురాలు రమాదేవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

ఆహార భద్రత చట్టాన్ని కాపాడే బాధ్యత కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి దే

ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :
కేంద్ర బిజెపి ప్రభుత్వం గ్రామీణ నీరు పేదలకు అండగా వున్నా 2013 ఆహార భద్రత చట్టం. కరువులో పేద ప్రజలకు ఆకాలి తీరుస్తున్న ఉపాధి హామీ 2005 చట్టాన్ని రద్దు చేయటాన్ని నిరసిస్తూ రేషన్ షాపు ముందు కూలీల దగ్గర నిరసనవ్యవసాయం కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈరోజు కుర్మిద్ద గ్రామంలో రేషన్ షాపు ముందు.ఉపాధి కూలీల దగ్గర నిరసన అనంతరం వ్యకాస మండల నాయకులు ఎం సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లొ జిల్లా అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడుతు నిరుపేదలు అంత్యోదయ కార్డుల ద్వారా వచ్చే 35 కేజీల బియ్యం నమ్ముకొని జీవిస్తు న్నారు ఈ గ్రామంలో 29 మంది వున్నారు బిజెపి కేంద్ర ప్రభుత్వం 2013 హాహార భద్రత చట్టాన్ని రద్దు చేసి మనిషికి 7 kg ల బియ్యం ఇస్తా మానడం పేదవారికి ఆకాలి గోస మిగిల్చాడమే వారి హక్కును కలరాయ డమే హాహార భద్రత 2013 చట్టాన్ని రద్దును విరమించి రేషన్ షాపులు బలోపేతం చేసి 14 రకాల నిత్యావసర సరుకులు ఇచ్చి ఆదుకోవాలి. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నీరు పేదలకు కరువులో అండగా వుండి కాపాడుతుంది ఇట్లాంటి చట్టాన్ని మహాత్మా గాంధీ పేరుతో వున్నా చట్టాన్ని రద్దు చేసి వి బి జీరామ్ జి 2026 చట్టానన్ని తేవడం అంటే ఉపాధిని క్రమంగా కూలీలకు దూరం చేయడమే జి రామ్ జి చట్టాన్ని రద్దు చేసి రోజు కూలి 800 ఇవ్వాలని రెండు పూటల ఫొటోలు రద్దు చేయాలనీ వర్షాలు లేఖ పనులు లేవు కాబట్టి ఉపాధి పని కొనసాగిం చాలనీ కూలీల దగ్గర నీరసన చేయడం జరిగిందిఎస్సీ మాల బస్తి లొ 50 ఇండ్లు వున్నవి క్రిష్ణ వాటర్ సరిగ్గా రాకా భోర్ వాటర్ డైరక్టుగా వాడుతు న్నారు ట్యాఫ్ లేకపోవడం తో నీళ్లు రోడ్ పైన నిలవడం మూలంగా రోడ్లు పాకూరు పట్టి ఇప్పటికి చాలా మంది జారీ పడ్డారు ఈగలు దోమలుకూడా ఐనవి ఇందిరమ్మ ఇల్లుకు అనుకుని కరంటు వైర్లు ప్రమాదకరంగా వున్నవి తీసివేయాలి ఎస్సీ కాలనిలో రోడ్ లేఖ ఇబ్బందిగా వుంది ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సరిగ్గా రావడం లేదు ఇంకా అనేక సమస్యలు మా దృష్టికి రావడం జరిగింది ప్రభుత్వం దళిత బస్తిలకు అధిక నిధులు ఇవ్వాలి కార్యక్రమం లొ వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు ఎం జంగయ్య సంజీవ తదితరులు వున్నారు.

ప్రజల ఆకాంక్షలను మీడియా వెల్లడించాలి

భద్రాచలం, నేటి శుభోదయ :
ప్రజల ఆకాంక్షలను, మనోభావాలను మీడియాప్ వెల్లడించా లనీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె . శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోషల్ మీడియా ప్రజల మనోభారాలను తీర్చలేదని ఆయన అన్నారు. టి యు డబ్ల్యూ జే (ఐ జె యు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలంలో "సమాజం పై సోషల్ మీడియా ప్రభావం అనే అంశం పై సదస్సు నిర్వహిం చారు. టి యు డబ్ల్యూ జే (ఐ జె యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాం నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు లో శ్రీనివాస్ రెడ్డి ముఖ్య వక్త గా ప్రసంగించారు. చట్టం పరిధిలోకి రాని సోషల్ మీడియా పరిధి హద్దులు దాటితే ప్రమాదకరమని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలు ప్రభావం మంచి చెడులను నిర్దేశించే విధంగా తయారైందని ఇది అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. డిజిటల్ యుగంలో అసలైన జర్నలిస్టులు చట్ట పరిధిలోకి వస్తారని సోషల్ మీడియా ప్రతినిధులు చట్టం పది దాటి పనిచేస్తారని, వారికి గేట్ కీపర్ లేని కారణంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే అది సమాజానికి మంచిది కాదని అన్నారు. సమాజం మారుతున్న క్రమంలో ప్రచార సాధనాలలో మార్పులు సంభవించి చోటు చేసుకున్న పరిణామాలు ఇదే తరహాలో ముసుముందు ఉంటాయను కుంటే పొరపాటు అవుతుందని అన్నారు.ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచాన్ని చూడొచ్చని, సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచవ్యా ప్తంగా విస్తరిస్తున్న క్రమంలో మంచి చెడులను పరిగణలోకి తీసుకునే ఆలోచన పెరగకపోతే అది సమాజంపై విష ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. పత్రికల స్థానాన్ని ఎలక్ట్రానిక్ మీడియా మింగేసిన క్రమంలో యూరప్ లో పత్రికల మనుగడ అంతరించిపోయిందని తెలిపారు. ఈపరిస్థితి మనదేశంలో కూడా వచ్చే అవకాశం లేకపోలేదని స్పష్టం చేశారు. నిరక్షరా స్యత ఎక్కువగా ఉండటం వలన ఈ పరిణామం చోటు చేసు కుంటుందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో డిజిటల్ యుగం సమాజాన్ని ఏలుతుందని ఇదే ఫైనల్ అవుతుందని అనుకుంటే పొరపాటు అవుతుందని అన్నారు. 2025 వరకు 14 ఇంటర్నెట్ కలెక్షన్లు ఉన్నాయని అత్యధికులు 44 ఏళ్ల లోపు వారే ఎక్కువగా దీని ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. ఇంటర్నెట్ను వీక్షించే వారిలో 16 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల వరకు ఉన్నవారు 33 శాతం మంది ఉన్నారని పేర్కొన్నారు. ఇంటర్నెట్ ద్వారా వ్యక్తిగత కమ్యూనికేషన్ పెంచు కోవచ్చని, కోట్లాదిమందికి సమాచారం అందించే శక్తి డిజిటల్ మీడియాకు వచ్చిందన్నారు. ఇదే ఇంటర్నెట్ ఒక్క సెకండ్లో వ్యక్తిని అప్రతిష్టపాలు చేసే అవకాశం కూడా ఉందని తెలిపారు . భక్తుల అంతరంగిక అంశాలను బయటపడేందుకు డిజిటల్ మీడియా ను ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రజలు ఆశించిన రీతిలో వార్తలు రాని కారణంగా సోషల్ మీడియాను ఆశ్రయిస్తున్న పరిస్థితి ప్రస్తుతం మనం చూస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాం నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు లో శ్రీనివాస్ రెడ్డి ముఖ్య వక్త గా ప్రసంగించారు. చట్టం పరిధిలోకి రాని సోషల్ మీడియా పరిధి హద్దులు దాటితే ప్రమాదకరమని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలు ప్రభావం మంచి చెడులను నిర్దేశించే విధంగా తయారైందని ఇది అత్యంత బాధా కరమని పేర్కొన్నారు. డిజిటల్ యుగంలో అసలైన జర్నలిస్టులు చట్ట పరిధిలోకి వస్తారని సోషల్ మీడియా ప్రతినిధులు చట్టం పది దాటి పనిచేస్తారని, వారికి గేట్ కీపర్ లేని కారణంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే అది సమాజానికి మంచిది కాదని అన్నారు. సమాజం మారుతున్న క్రమంలో ప్రచార సాధనాలలో మార్పులు సంభవించి చోటు చేసుకున్న పరిణామాలు ఇదే తరహాలో ముసుముందు ఉంటాయనుకుంటే పొరపాటు అవు తుందని అన్నారు.ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచాన్ని చూడొచ్చని, సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న క్రమంలో మంచి చెడులను పరిగణలోకి తీసుకునే ఆలోచన పెరగకపోతే అది సమాజంపై విష ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. పత్రికల స్థానాన్ని ఎలక్ట్రానిక్ మీడియా మింగేసిన క్రమంలో యూరప్ లో పత్రికల మనుగడఅంతరించిపోయిందని తెలిపారు. ఈపరిస్థితి మనదేశంలో కూడా వచ్చే అవకాశం లేకపోలేదని స్పష్టం చేశారు. నిరక్షరాస్యత ఎక్కువగా ఉండటం వలన ఈ పరిణామం చోటు చేసుకుంటుందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో డిజిటల్ యుగం సమాజాన్ని ఏలుతుందని ఇదే ఫైనల్ అవుతుందని అనుకుంటే పొరపాటు అవుతుందని అన్నారు. 2025 వరకు 14 ఇంటర్నెట్ కలెక్షన్లు ఉన్నాయని అత్యధికులు 44 ఏళ్ల లోపు వారే ఎక్కువగా దీని ఉపయోగిస్తు న్నారని పేర్కొన్నారు. ఇంటర్నెట్ను వీక్షించే వారిలో 16 సంవ త్సరాల నుండి 25 సంవత్సరాల వరకు ఉన్నవారు 33 శాతం మంది ఉన్నారని పేర్కొన్నారు. ఇంటర్నెట్ ద్వారా వ్యక్తిగత కమ్యూనికేషన్ పెంచుకోవచ్చని, కోట్లాదిమందికి సమాచారం అందించే శక్తి డిజిటల్ మీడియాకు వచ్చిందన్నారు. ఇదే ఇంటర్నెట్ ఒక్క సెకండ్లో వ్యక్తిని అప్రతిష్టపాలు చేసే అవకాశం కూడా ఉందని తెలిపారు . భక్తుల అంతరంగిక అంశాలను బయటపడేందుకు డిజిటల్ మీడియా ను ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రజలు ఆశించిన రీతిలో వార్తలు రాని కారణంగా సోషల్ మీడియాను ఆశ్రయిస్తున్న పరిస్థితి ప్రస్తుతం మనం చూస్తున్నామని తెలిపారు. ఐ జెయు జాతీయ సెక్రెటరీ జెనరల్ సోమసుందర్, ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకటరావు, పాయం వెంకటేశ్వర్లు, పట్టణ ప్రముఖులు పాకాల దుర్గా ప్రసాద్, ఐ జె యు నేషనల్ కౌన్సిల్ సభ్యులు బివి రమణా రెడ్డి, టి యు డబ్ల్యూ జే (ఐ జె యు) రాష్ట్ర కమిటీ సభ్యులు వేణు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జె వి రత్నం, కార్యదర్శి జునుమాల రమేష్ పాల్గొన్నారు.

వైయస్సార్ అభిమానుల ఆధ్వర్యంలో వైయస్సార్ 77వ జయంతి వేడుకలు

ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ : తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డా. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తూ.. తలకొం డపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వైయస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూమహానీయతకు చిరునామా...మానవత్వా నికి ప్రతిరూపం... ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి పేదవాడి ఇంట్లో ఆరోగ్యానికి భరోసా ఇచ్చిన "ఆరోగ్యశ్రీ"...ప్రాణాపాయంలో ఉన్నవారికి ఆశాకిరణమైన "108 అంబులెన్స్"ఆకలితో అలమటించే కుటుంబాలకు అండగా నిలిచిన "రూ.2 బియ్యం".ఇవన్నీ ఒక నాయకుడి పాలన కాదు,ఒక తండ్రి ప్రేమకు నిదర్శనం.పాలకుడిగా పదవి చేపట్టలేదు...ప్రజల కష్టాలను తన బాధగా మోసిన ప్రజానాయకుడిగా చరిత్రలో నిలిచి పోయారు.కన్నీటి కళ్లలో ఆశను నింపిన నాయకుడు...నిరుపేద హృదయాల్లో దేవుడిలా నిలిచిన మహోన్నత వ్యక్తిత్వం.అధికారంలో ఉన్నంతకాలం ప్రజల కోసం జీవించారు..అధికారాన్ని విడిచినా ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారు.ఆరోగ్యశ్రీతో ఆరోగ్యాన్ని 108తో ప్రాణాలను రైతుకు ఉచిత విద్యుత్‌తో వ్యవసా యాన్ని... ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో విద్యార్థుల భవిష్యత్తును.గృహ

పథకాలతో పేదల కలలను సాకారం చేసిన మహానేత.ప్రజల కన్నీటిని తుడిచిన చేయి.పేదల గుండెల్లో దేవుడిగా నిలిచిన పేరు...డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి అనంతరం రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

గురువారం | హైదరాబాద్
09 - 07 - 2026
www.netisubhodaya.com
నేటి శుభోదయ

ఆర్టీసీ వైద్యశాలలో బాధ్యతలు స్వీకరించిన ఎస్ఎంఓ డాక్టర్ గిరిసింహారావు

ఖమ్మం, నేటి శుభోదయ : ఆర్టీసీ ఖమ్మం ప్రాంతీయ వైద్యశాలలో సీనియర్ మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ గిరి సింహారావు బాధ్యతల స్వీకరించారు. బుధవారం సాయంత్రం వైద్యశాలలో ఆయనకు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్, డిపో కమిటీల ఆధ్వర్యంలో స్వాగతం పలికిన పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు.కరీంనగర్ జోనల్ వైద్యశాల నుండి బదిలీపై వచ్చిన సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గిరి సింహారావు తిరిగి ఖమ్మం రీజియన్‌కు చేరుకుని తన విధుల్లో జాయిన్ అయ్యారు.ఈ సందర్భంగా ఖమ్మం రీజియన్, డిపో కమిటీల ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది.స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్ డబ్లూఎఫ్) ఖమ్మం ప్రతినిధులు,కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ గతంలో ఖమ్మం రీజియన్‌లో కార్మికులకు కుటుంబ సభ్యులకు వైద్య సేవలందించిన గిరిసింహారావు అందరి అభిమానధనుడిగా తిరిగి ఇక్కడికే రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.కార్మికుల,సిబ్బంది ఆరోగ్య విషయాల్లో ఆయన ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ఆయన రాకతో రీజియన్ లోని సిబ్బందికి మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు గుండు మాధవ రావు,పిట్టల సుధాకర్, ఉపాధ్యక్షులు వి.రమేష్,ఆర్టీసి శ్రామిక మహిళా రీజియన్ కన్వీనర్ డి సరిత,డిపో అధ్యక్ష కార్యదర్శులు గడ్డం వెంకటయ్య గుగ్గిల రోశయ్య సహాయ కార్యదర్శి గుర్రం రామారావు లు పాల్గొని డాక్టర్ గిరి సింహారావు కు అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు.తనకు శుభాకాంక్షలు తెలిపిన వారికి ఆయన ధన్యవాదములు తెలిపారు.

నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం

ఖమ్మం, నేటి శుభోదయ : మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సోదరి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు బుర్రి ఇందిర, వెంకట్‌కుమార్ దంపతుల కుమార్తె సౌజన్య వివాహం సుమిత్‌కుమార్‌తో బుధవారం రాత్రి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి , తాళ్లూరి జీవన్ కుమార్, మోరంపూడి ప్రసాద్ రావు, మాజీ కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, గొడ్డేటి మాధవరావు, అప్పారావు, వాకదాని కోటేశ్వరరావు, కృష్ణ ప్రసాద్ సహా పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

దివంగత మాజీ సిఎం డాక్టర్ వైయస్ఆర్ 77వ జన్మదిన వేడుకలు

వరంగల్, నేటి శుభోదయ :
వరంగల్ తూర్పు నియోజకవర్గం లోనీ పోచమ్మ మైదానం సెంటర్ లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అయూబ్ ఆధ్వర్యంలో బుధవారం దివంగత నేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి,ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య ,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎరబెల్లి స్వర్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల సంక్షేమం కోసం నిరంతరం తాపత్రయపడ్డారని, రైతులకు ఉచిత కరెంటు, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ లాంటి పథకాలు ఎన్నో తీసుకొచ్చి పేదల అభ్యున్నతికి పాటుపడినరని, పేర్కొన్నారు. రాజకీయంగా మేము తెలంగాణ వాదుల మైనప్పటికీ, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వరంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో రంగశాయిపేట లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు, వరంగల్ శాశ్వత మంచినీటి పథకానికి, రాజీవ్ గృహకల్ప కింద ఇండ్లను తదితర పథకాలను మంజూరు చేసి శంకుస్థాపన చేసిన మహనీయులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.కానీ డా.వైఎస్అర్ వారసులమని చెప్పుకునే పెద్దలు, గతంలో దేశాయిపేట మరియు దూపకుంట లో పేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ పట్టాల లబ్ధిదారులకు గతంలో ఇచ్చిన హామీ మేరకు డబుల్ బెడ్ రూములు మంజూరు చేయించి ఇచ్చినప్పుడే డాక్టర్ వైయస్ రాజ శేఖర్ రెడ్డి కి నిజమైన నివాళులు అర్పించిన వారవుతారని ఆ విధంగా లబ్ధిదారులకు, లాభం చేకూర్చే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు నల్లగొండ రమేష్, తాజా మాజీ కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజ్ శిరిష శ్రీమన్, తత్తరి లక్ష్మణ్, జన్నుఅరుణ్, దామెర సర్వేశం, ధూపం సంపత్ , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పర మేశ్వర్, తూర్పు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి సలీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంట్ల రాజు, 21వ డివిజన్ అధ్యక్షుడు కొమ్ముల సందీప్, జన్ను రవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమలక్షి , గిరి గిరి పుష్ప ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండి బజార్ మర్చంట్ అధ్యక్షులు ఎండి మాషుక్, ఓబీసీ కోఆర్డినేటర్ కోదాటి అనిల్, ఎన్ఎస్ యుఐ నగర మాజీ అధ్యక్షుడు చాగంటి శ్రీనివాస్, బొలుగొడ్డు శ్రీనివాస్, సందెల దామోదర్, బత్తిని లింగయ్య, నరిగే శ్రీను, సన్నీ, ఇనుగాల బాబు, పెండ్యాల కొమురయ్య, పెండ్యాల స్వరాజ్,మార్త ఆంజనేయులు,రామ యాదగిరి, బోలుగోడు అనిల్, గుత్తికొండ తిరుపతి,బత్తుల వినోద్, గజ్జల లింగమూర్తి, ఎండి కమాలుద్దీన్,నటరాజు శ్రీధర్, తోట బాలరాజు,గుండేటి సతీష్ వస్కుల ఉదయ్, బండ్ల సురేందర్ జిన్నారపు రాజు, ఆదాం, కుసుమ మురళి తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

మీ-సేవ కేంద్రాల ద్వారా కూడా యూరియా స్లాట్ బుకింగ్ కు అవకాశం

- కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

నిజామాబాద్, నేటి శుభోదయ : రైతులకు అవసరమైన యూరియా ఎరువుల పంపిణీని మరింత సులభతరం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.మీ-సేవ కేంద్రాల ద్వారా కూడా యూరియా స్లాట్ బుకింగ్ కు అవకాశం కల్పించిందని సూచించారు.అన్ని మీ సేవ (MeeSeva) కేంద్రాల్లో యూరియా స్లాట్ బుకింగ్ విధానం అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు.స్మార్ట్‌ఫోన్ లేని రైతులు,స్వయంగా ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోలేని రైతులు తమ సమీపంలోని మీ-సేవ కేంద్రాన్ని సందర్శించి యూరియా స్లాట్‌ను సులభంగా బుక్ చేసుకోవచ్చని అన్నారు.స్మార్ట్‌ఫోన్ సౌకర్యం లేని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,సకాలంలో తమ అవసరాలకు సరిపడా యూరియా ఎరువులు పొందాలని కలెక్టర్ సూచించారు.కాగా,ఈ విషయమై రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

బిజెపి చొరవతో సింగరేణి సంస్థకి తాడిచర్ల ఫేస్ 2 కేటాయింపు

మంథని, నేటి శుభోదయ :
మంథని నియోజకవర్గంలో సింగరేణి ప్రాంత అభివృద్ధి కోసం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ప్రతినిధుల బృందం చొరవ తో మంథని నియోజకవర్గంలోని తాడిచెర్ల ఫేస్ 2 ను సింగరేణి సంస్థకు కేటాయించడం పట్ల మంథని బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతగా బుధవారం భారతీయ జనతా పార్టీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ మంథని పట్టణ మండల కమిటీ పక్షాన నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఎలాంటి వేలం ప్రక్రియ లేకుండా నేరుగా సింగరేణికి తాడిచర్ల-II బొగ్గు బ్లాక్‌ను కేటాయించడం పట్ల మోదీ ప్రభుత్వానికి ఈ ప్రాంతంపై ఉన్న ప్రేమకు నిదర్శనమన్నారు. ఇది కేవలం బొగ్గు బ్లాక్ కేటాయింపు కాదు, మన తెలంగాణ ప్రాంత ఆర్థిక ప్రగతికి వేసిన బలమైన పునాది అని పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం ద్వారాఈ బ్లాక్ ద్వారా 182 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు అందుబాటులోకి రానున్నాయన్నారు. దీని ద్వారా 64,000 కోట్లకు పైగా రెవెన్యూ ఉంటుందన్నారు. వేలం ప్రక్రియ లేకపోవడం వల్ల 2,550 కోట్ల రూపాయల ఆక్షన్ ప్రీమియం ఆదా అయింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు సబ్బని సంతోష్, మాజీ అధ్యక్షులు బూడిద తిరుపతి, బోగోజు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, పట్టణ ఉపాధ్యక్షులు బొల్లంపల్లి లక్ష్మణ్, నాంపల్లి రమేష్, నారమళ్ళ కృష్ణ, దాసరి శ్రవణ్, రేపాక శంకర్ పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు, వొడ్నాల శ్రీనివాస్, షరీ ఫుద్దీన్ పాల్గొన్నారు.

శివాజీ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని యువత విజ్ఞప్తి

కేశంపేట, నేటి శుభోదయ :
కేశంపేట మండలంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా కనీస సౌకర్యాలు కూడా కల్పించకపోవడంపై స్థానిక యువత అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇదే ప్రదేశంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు తక్షణమే అనుమతి మంజూరు చేయాలని యువత ప్రభుత్వాన్ని కోరింది.ఈ సందర్భంగా యువత ప్రతినిధులు మాట్లాడుతూ, దేశ చరిత్రలో ధైర్యసాహసాలకు, పరిపాలనా దక్షతకు ప్రతీకగా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం కేశంపేటలో ఏర్పాటు కావడం యువతకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ విగ్రహ ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను సమానంగా గౌరవిస్తూ, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై రాజకీయాలకు అతీతంగా స్పందించి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు తలసాని పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,, కేశంపేట ప్రజల చిరకాల కోరిక అయిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం వెంటనే అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. యువత ఆకాంక్షలను గౌరవించి, విగ్రహ నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.